
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 134 | ది. 26-7-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 134 | Date : 26-7-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


## తెలంగాణ క్యాబినెట్ భేటీ వాయిదా

**హైదరాబాద్, జూలై 25 (వార్తాప్రభ) :** తెలంగాణ క్యాబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ రోజు సచివాలయంలో జరగాల్సిన క్యాబినెట్ భేటీని సోమవారానికి వాయిదా వేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ రోజు మంత్రివర్గ సమావేశం జరగాల్సి ఉంది. అయితే, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ఉన్నారు. అదేవిధంగా, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొంటున్న నేపథ్యంలో మంత్రివర్గ సమావేశం వాయిదా వేసినట్లు తెలుస్తోంది. క్యాబినెట్ భేటీని సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు అధికారవర్గాల సమాచారం.

## మోదీ విదేశీ పర్యటనలు.. మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

- ఒక్క ఫ్రాన్స్ పర్యటనకే రూ.25 కోట్లు
- ఇటీవలి ఐదు దేశాల పర్యటనకు రూ.67 కోట్లు
- రాజ్యసభలో కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడి



**న్యూఢిల్లీ,జూలై 25 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చయిందనే వివరాలను ఆయన వెల్లడించారు. 2021 నుంచి 2024 మధ్య కాలంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు రూ.295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ.25 కోట్లు ఖర్చయిందని వివరించారు. 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ.22 కోట్లు ఖర్చయిందన్నారు. ఇటీవల మోదీ ఐదు దేశాలలో పర్యటించగా దీనికోసం రూ.67 కోట్లు ఖర్చయిందని తెలిపారు. ఈ ఏడాదిలో మోదీ మారిషస్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటించారు. అయితే, ఈ దేశాలకు సంబంధించిన ఖర్చులను మాత్రం మంత్రి వెల్లడించలేదు.

## పీ-4 మోడల్ లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

–రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి,జూలై 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ–4 మోడల్ లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ–4 మోడల్ కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు... 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ–4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు

- 6లో


మహారాజశ్రీ విజయవాడ 13 అదనపు జిల్లా కోర్టులో
O.S. No. 312/2012
I.A. No. 554/2019
Kota Venugopal, S/o. Venkateswara Rao, D.No. 41-7-29, Vikram Durgayya Street, Krishna Lanka, Vijayawada-520013.
... Petitioner/Plaintiff
And
1). Kondaveeti Radha Mohana Rao, S/o. Sitapathi Rao, Plot No. 28, Road No. 5, Lotusland Mark, Kedareswara Peta, Vijayawada-520003.
2). Sree Ram City Union Finance Ltd., Rep. by its Branch Manager, D.No. 27-14-59, 1st Floor, Raja Gopala Chary Street, Governerpeta, Vijayawada - 2.
... Respondents/Defendants
పై నెంబరు పిటీషన్, తమ కోర్టు వారు ది. 30-9-2025వ తేదిన పై నంబరు దావాలో పాస్ చేసిన డిస్‌మిసల్ ఆర్డరును రద్దు పర్చుమని పైన నంబరు పిటిషన్ దాఖలు చేసుకొని యున్నాను. సదరు పిటిషన్‌పై మీకు ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల తెలుపుకొనే నిమిత్తము ది. 13-08-2025వ తేది ఉదయం 10-30 గంటలకు మీరు స్వయముగా గాని లేక న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
ఇట్లు
డాక్టర్ ధారా సత్యనారాయణ
పిటిషనరు తరపు న్యాయవాది
మొగల్‌రాజ్‌పురం,
విజయవాడ - 520010.
సెల్ నెం. 9440320535.
25-7-2025.



IN THE COURT OF THE HON'BLE 2ND ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) VIJAYAWADA
I.A. No. 536/2024
I.A. No. 537/2024
IN
CREDITORS I.P. No. 55/2023
BETWEEN :-
Eadhi Srinivasa Rao
... Petitioner
And
Kundeti Durga Rao And Others .... Respondents
To
Respondent No. 3 : Kundeti Venkata Durga Ramadevi, W/o. (Late) Durga Rao, D.No. 11-4-9, 2nd Floor, Annapurna Buildings, Haddar Saheb Street, Near Janda Chettu, Vijayawada-520002.
Respondent No. 4 : Kundeti Prasad, S/o. (Late) Durga Rao, D.No. 11-4-9, 2nd Floor, Annapurna Buildings, Haddar Saheb Street, Near Janda Chettu, Vijayawada-520002.
Respondent No. 5 : Kundeti Bhuvaneswari, D/o. (Late) Durga Rao, D.No. 11-4-9, 2nd Floor, Annapurna Buildings, Haddar Saheb Street, Near Janda Chettu, Vijayawada-520002.
Please take notice that the above Petitions posted to 06-08-2025 for your appearance and so that all of you are summoned to appear before the Court on that Day at 10-30 A.M. Else the Suit will be decided in your absence.
Court Adjournment Date : 06-08-2025
Bevara Atchuteswar, Gundu Gangadhar
Advocates for Petitioner
Vijayawada
25-07-2025


## మార్గదర్శులుగా ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులు

- బంగారు కుటుంబాలకు సాయం అందించాలని నిర్ణయం
- 'జీరో పావర్టీ పీ4' సమీక్షలో వెల్లడించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అందరూ కలిసిరావాలని ఆకాంక్ష
- రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత



**అమరావతి, జూలై 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు...శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగాస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా... మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం దోహద పడుతుందని అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు.

**ఆగస్ట్ 10లోగా పీ4 ప్రాధాన్యతల సర్వే:** 'బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్ 10లోగా పూర్తి చేయాలి. మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలిగించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు.

**మార్గదర్శులుగా 57,503 మంది నమోదు :** ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని...మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**3 విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు :** 3 విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం...ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివృద్ధి–సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## ఆయుష్ విభాగంలో 358 పోస్టుల భర్తీకి నిర్ణయం

- ఆయుష్ సేవల విస్తరణ కోసం సత్వర నియామకాలు చేయాలని మంత్రి ఆదేశం
- 71 మంది డాక్టర్లు, 26 జిల్లాలకు ప్రోగ్రాం మేనేజర్లు, సహాయకుల సత్వర అవసం



**అమరావతి,జూలై 25 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వ వైఖరికి భిన్నంగా రాష్ట్రంలో ఆయుష్ సేవలను విస్తృతం చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా ఈ విభాగంలో 358 మంది వైద్యులు, ఇతర సిబ్బందిని వెంటనే నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 71 మంది డాక్టర్లు, 26 మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లు, 90 మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు మొత్తం 358 మందిని సత్వరమే నియమించడానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనా కాలంలో ఆయుష్ సేవలపై కేలవం రూ.37 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఈ రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. దీనికి భిన్నంగా వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చొరవతో 2024–25 సంవత్సరానికి రాష్ట్రానికి కేంద్రం రూ.83 కోట్లు మంజూరు చేసింది. 2024–25 సంవత్సరానికి కేంద్రం ఆమోదించిన స్టేట్ యానువల్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో 2025–26 సంవత్సరానికి రాష్ట్రంలో ఆయుష్ మిషన్ కింద రూ.250 కోట్ల మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. ఈ స్థాయిలో ఆయుష్ సేవల విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో ఈ విభాగంలో సిబ్బంది కొరతపై మంత్రి సమీక్షించి, తక్షణమే 358 పోస్టుల్ని భర్తీ చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఆయుష్ సేవల్ని అందించేందుకు 71 మంది డాక్టర్లను, 26 మంది జిల్లా ప్రోగ్రాం మేనేజర్లను, వారికి సహాయక సిబ్బందిని, 90 మంది పంచకర్మ థెరపిస్టులతో పాటు ఇతర సిబ్బందిని నియమించనున్నారు. వీరిని కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో రాష్ట్ర వైద్య సేవల నియామకాల మండలి ద్వారా ఎంపిక చేస్తారు. మద్యానికి బానిసలైన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడానికి ముగ్గురు సైక్రియాట్రిస్టుల్ని కూడా నియమిస్తారు.

## ఇందిరా గాంధీ రికార్డును బద్దలుగొట్టిన ప్రధాని మోదీ..



**న్యూఢిల్లీ,జూలై 25 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత రాజకీయాల్లో మరో చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్నారు. నేటితో (జూలై 25, 2025) ఆయన 4,078 రోజుల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు. ఇందిరా గాంధీ 4,077 రోజులు నిరంతరాయంగా ప్రధానమంత్రిగా ఉన్న రికార్డును అధిగమించారు. ప్రస్తుతం మోడీ దేశంలో అత్యంత ఎక్కువ కాలం పనిచేసిన రెండవ ప్రధానమంత్రిగా రికార్డుకెక్కారు. ఇదిలా ఉండగా.. మోడీ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా తన పదవీకాలాన్ని ప్రారంభించారు. రాష్ట్రం, కేంద్రం రెండింటిలోనూ దాదాపు 24 సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపించారు. ఈ ఘనత ఇప్పటివరకు మరే ఇతర భారత ప్రధానమంత్రి పేరు మీద లేదు. మోడీ రాజకీయ ట్రాక్ రికార్డ్‌లో వరుసగా మూడు జాతీయ ఎన్నికలలో పార్టీని విజయపథంలో నడిపించారు. ఈ ఘనత గతంలో జవహర్‌లాల్ నెహ్రూ మాత్రమే సాధించారు.

## టెక్స్ టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టండి

- గేమ్ ఛేంజర్ గా 'కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్'
- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో అపార అవకాశాలు
- 'తైవాన్' పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం



**హైదరాబాద్,జూలై 25 (వార్తాప్రభ) :** ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి అపార అవకాశాలున్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టి 'రైజింగ్ తెలంగాణ'లో భాగస్వామ్యం కావాలని తైవాన్ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తైవాన్ టెక్స్ టైల్ ఫెడరేషన్(టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'స్వల్ప కాలంలోనే టెక్స్ టైల్ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగింది. రాష్ట్ర పారిశ్రామిక జీఎస్ వీఏ 2024–25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో టెక్స్ టైల్ రంగం కీలక పాత్ర పోషించింది. దేశంలోనే అత్యంత నాణ్యమైన పత్తి ఇక్కడే పండుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేసిన కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్(కేఎంటీపీ) గేమ్ ఛేంజర్ గా మారింది. ప్రపంచ పటంలో తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తోంది' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'కేఎంటీపీలో జిన్నింగ్, స్పిన్నింగ్, వీవింగ్, ప్రాసెసింగ్, గార్మెంటింగ్ అన్నీ ఒకే చోట పూర్తి చేసేలా అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశాం. టెక్స్ టైల్ దిగ్గజ కంపెనీలు యంగాన్, కైటెక్స్, గణేషా ఎకోస్ఫియర్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టాయి. రవాణా సౌకర్యాలపరంగా కూడా ఈ ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. హైదరాబాద్ %–% నాగ్ పూర్ %–% విజయవాడ ఇండస్ట్రియల్ కారిడార్ కు అనుసంధానంగా ఉంటుంది. ఫంక్షనల్ టెక్స్ టైల్స్, ఎకో %–% డైయింగ్, టెక్స్ టైల్ రీసైక్లింగ్ తదితర అంశాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయి'

- 6లో

## తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్

- జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక
- ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం



**న్యూఢిల్లీ,జూలై 25 (వార్తాప్రభ) :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు.కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక, 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన కమల్ హాసన్... 2021 తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటిస్తూ.. డీఎంకేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. డీఎంకే పార్టీ తమిళనాడులో తమ పార్టీ జెండా ఎగురవేసింది. ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో నాలుగు రాజ్యసభ స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## రాజధానిపై కొంతమంది చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దు

- మూడేళ్లలో మాట ఇచ్చిన విధంగా అమరావతి నిర్మాణం వందశాతం పూర్తి చేస్తాం
- వచ్చే మార్చి నాటికి ప్రభుత్వ భవనాలతో పాటు అవసరమైన వసతులు కల్పన పూర్తి
- గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ కు - ఏపీకి మధ్య రిలేషన్స్ దెబ్బతిన్నాయి
- సింగపూర్ పర్యటనతో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర తొలగించే ప్రయత్నాలు చేస్తాం
- అమరావతి పర్యటన తర్వాత మీడియాతో మంత్రి నారాయణ.......





**అమరావతి,జూలై 25 (వార్తాప్రభ) :** రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టు కుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు.. .ప్రజలకు, అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరా వతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి... సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికా రులు,గెజిటెడ్ అధికారులు టైప్ - 1,టైప్ -2,గ్రూప్ - డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు...అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు మంత్రి...ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మాట్లాడారు...మంత్రిగారు మీడియాతో మాట్లాడిన వివరాలు... గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత టెండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై,ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం...ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి... నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం...వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది...మరో 5 టవర్ల నిర్మాణం

- 6లో

# విజయవాడ కు జాతీయ స్థాయిలో సూపర్ స్వచ్ఛ లీగ్ లో 10వ స్థానం

● నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ను అభినందించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం



**విజయవాడ,జూలై 25 (వార్తాప్రభ) :** జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సూపర్ స్వచ్ఛ లీగ్ లో 10 లక్షల పైన ఉన్న జనాభా కలిగిన నగరాలలో విజయవాడ నగర పాలక సంస్థ స్థానం సంపాదించిన సందర్భంగా సూపర్ స్వచ్ఛ లీగ్ లో స్థానం సంపాదించడానికి విశేష కృషి చేసిన నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ హెచ్ ఎం. ధ్యానచంద్ర ను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు గౌరవ శ్రీ కె.ఆర్ సూర్యనారాయణ జనరల్ సెక్రెటరీ శ్రీ కె. రమేష్ కుమార్ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ విజయవాడ నగర అధ్యక్షులు కె.ఎస్.ఎన్ రవీంద్ర కుమార్ , విజయవాడ నగర జనరల్ సెక్రటరీ కె.శ్రీనివాసరావు , ఎన్టీఆర్ జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు కె.జాన్సన్ , సంఘ నాయకులు సిహెచ్ ప్రసాద్, కె. కృష్ణ ఆర్ బ్రహ్మేశ్వరరావు పి జ్యోతి బాబు ఈ హరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్స్ నిరసన



**కాకినాడ,జూలై 25 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రధాన కార్యాలయం పిలుపునుసరించి కాకినాడ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ తరపున కేంద్ర ప్రభుత్వ పెన్షనర్స్ మరియు ఆలిండియా పోస్టల్ అండ్ ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ తరపునమానవహారం ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు.వెలిడేషన్ చట్టం రద్దుచేయాలని, వాలిడేషన్ నిబంధన వద్దని సమానత్వం కావాలని, ఎనిమిదో వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని ఎనిమిదో వేతన సంఘం సిఫార్సులు అందరికీ అందరికీ వర్తింపజేయాలని నినాదాలు చేశారు. ఆల్ ఇండియా పోస్టల్, అండ్ ఆర్ఎంఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ కాకినాడ డివిజన్ ప్రెసిడెంట్ జీవీ లక్ష్మీనారాయణ కార్యదర్శి తురగా సూర్యారావు ఫైనాన్స్ కార్యదర్శి రామారావు కేంద్ర ప్రభుత్వం పెన్షన్ సమాఖ్య అధ్యక్షులు శ్రీ రంగయ్య కార్యదర్శి ఎస్విఎన్ సాయిరాం ఫైనాన్స్ కార్యదర్శి జి సర్వేశ్వరరావు ఏపీ పి అర్ పి ఏ అసోసియేషన్ అధ్యక్షులు కే సత్తిరాజు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డి మాణిక్యాలరావు, ఎం త్రినాధరావు. జి భాస్కరరావు, బి వెంకట రమణమ్మ సిహెచ్. వి జె మునేశ్వరరావు,డి.వీరభద్రరావు,ఎం కూర్మారావ్ వై కామేశ్వరరావు కొయ్య వీర్రాజు సిహెచ్ఎల్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరిచేరవు-డిఎం అండ్ హెచ్ ఓ డా.సుహాసిని

● వెల్వడం గ్రామంలో లార్వా నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించిన సుహాసిని



**మైలవరం,జూలై 25 (వార్తాప్రభ) :** వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దరిచేరవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సుహాసిని అన్నారు.ఫ్రైడే డ్రైడే కార్యక్ర మంలో భాగంగా శుక్రవారం ఆమె జిల్లా మలేరియా అధికారి డాక్టర్. మోతీ బాబుతో కలిసి మండలంలోని వెల్వడం గ్రామంలో పర్యటిం చారు.ఈ సందర్భంగా ఎస్సీ ఏరియాలో ని కొన్ని గృహాలను సందర్శిం చి ఆ ఇళ్లల్లో ఉన్న పాత్రలు,నీటి తొట్టెలలో దోమ లార్వా ను గుర్తించి ఆ ఇంటి వారికి లార్వా నివారణ గురించి అవగాహన కల్పించారు. పాత్రలు,తొట్టెలో లార్వాను డిస్పోజల్ గ్లాస్ (ప్లాస్టిక్ గ్లాసు)లో తీసుకొని గ్రామస్తులకు లార్వని చూపిస్తూ లార్వా ఎదుగుదల మరియు వాటి నివారణ ను డెమోనిస్ట్రేట్ చేసి వివరించారు.సీజనల్ వ్యాధుల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డాక్టర్.సునీల్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏఎన్ఎం లు,హెల్త్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండలమ్మ సన్నిధిలో శ్రావణ మాసోత్సవాల ప్రారంభం....



**గుడ్లవల్లేరు,జూలై 25 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో శ్రావణ మాస మహోత్సవ ములు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి అమ్మవారికి ప్రారంభమైన ఈ ఉత్సవ పూజల్లో ఆలయ ఈఓ ఆకుల కొండలరావు దంపతులు పీటలపై కూర్చొన్నారు. వచ్చే నెల 23వ తేదీ వరకు ఈ మాసోత్సవాలు జరుగుతాయని ఈఓ తెలిపారు. ప్రతిరోజు ఉదయం శ్రీ అమ్మవార్లకు దేవస్థానం ముఖ్య అర్చకులు శివ సంతోష్ శర్మ, అసాదు టి.వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉదయం 6నుండి 7.30గంటల వరకు సహస్రనామ కుంకుమార్చనలు, ప్రతి శుక్రవారం ఉదయం పం చామత అభిషేకములు, సహస్రనామ కుంకుమార్చనలు సాయంత్రం పంచహారతులు నిర్వహించబడును. వచ్చే నెల 15వ తేదీన శుక్రవారం ఉదయం 9గంటలకు మహిళలచే సాముహిక వరలక్ష్మి వ్రతములు భారీ ఎత్తున నిర్వహించనున్నామని ఈఓ కొండలరావు పేర్కొన్నారు

# ఆవిష్కరణల్లో జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషి

● రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్‌తో స్టార్టప్‌లకు సరికొత్త ఊపు ● వివిధ సమస్యలకు అందరికీ అందుబాటులో ఉండే పరిష్కారాలు ● జిల్లాకు ఆర్‌టీఐహెచ్ స్పోక్‌ను కేటాయించినందుకు సీఎం కి కృతజ్ఞతలు ● విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకూ చొరవ ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జూలై 25 (వార్తాప్రభ) :** రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్), స్పోక్స్ ద్వారా స్టార్టప్‌లకు కొత్త ఊపు రానుందని.. ఈ స్పోక్‌ను సద్వినియోగం చేసుకుంటూ జిల్లాను ఆవిష్కరణల్లో నెం.1గా నిలిపేందుకు కృషిచేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో శుక్రవారం వివిధ స్టార్టప్ కంపెనీలు ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతలకు, కొత్త ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని వేదికగా తీర్చిదిద్దేందుకు అమరావతిలో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాటు చేయడం జరుగుతోందని.. దీనికి అనుసంధానంగా రాష్ట్రంలో అయిదు ప్రాంతాల్లో స్పోక్స్‌లను కేటాయించడం జరిగిందని. ఎన్‌టీఆర్ జిల్లాకు కూడా ఒక స్పోక్‌ను కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఎనికేపాడులో రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ స్పోక్‌ను త్వరలోనే గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని.. ఈ నేపథ్యంలో సన్నద్ధతలో భాగంగా ట్రయల్‌రన్‌గా కలెక్టరేట్ ప్రాంగణంలో దాదాపు 62 స్టార్టప్‌లు తమ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, లిక్విడ్-సాలిడ్ వేస్ట్ రీసైకిలింగ్, డ్రోన్స్ యూజ్ కేసులు, అగ్రీ టెక్, ఎన్విరాన్ డిజిటల్ వంటి సొల్యూషన్స్‌ను ప్రదర్శించినట్లు వివరించారు. సమాజంలో నిత్య జీవితంలో ఎదురయ్యే వివిధ సమస్యలకు అందరికీ అందుబాటులో ఉండేలా కళాశాల విద్యార్థులు, యువత కొత్త ఆలోచనలతో ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నారని, వీరికి అన్ని విధాలా ఆర్‌టీఐహెచ్ హబ్, స్పోక్స్‌ల ద్వారా మద్దతు లభిస్తుందన్నారు. చాలా తక్కువ ఖర్చులో అందరికీ అందుబాటులో ఉండే టెక్ సొల్యూషన్స్‌ను ప్రోత్సహించి.. వివిధ పథకాలను సద్వినియోగం చేసుకునేలా, బ్యాకింగ్ మద్దతుకు సహాయసహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే కలెక్టరేట్‌లో ఇగ్నైట్ సెల్ ద్వారా వివిధ శాఖల పరిధిలో అందుబాటులో ఉన్న పథకాలు, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు మార్గాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, సరికొత్త ఆవిష్కరణలు దిశగా నడిపించేందుకు రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ దోహదం చేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. వివిధ స్టార్టప్ సంస్థల ప్రతినిధులు, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత సంస్థకు ట్రస్టు హాస్పిటల్ విరాళం



**కాకినాడ,జూలై 25 (వార్తాప్రభ) :** పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణీ స్త్రీలకు, రోగుల సహాయకులకు ఉచిత భోజన పంపిణీ అనాథ మరియు ఆర్థిక స్తోమత లేని చిన్నారులకు ఉచిత విద్య వసతి భోజన సదుపాయాలను అందిస్తున్న చేయూత సంస్థ సేవలను అభినందించిన ట్రస్టు మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై.కళ్యాణ్ చక్రవర్తి రూ.25 వేలు చెక్కును చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రవికుమార్ కు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సంస్థ పేరుకు తగ్గట్టుగా కార్యక్రమాలు నిర్వహించడమే కాక అనేక మందికి ఆర్థికంగానూ, పేదలకు విద్య ను ఉచితంగా అందించడంలోనూ చేస్తున్న ప్రాజెక్టులు స్ఫూర్తిదాయకమన్నారు తమ ట్రస్టు నుండి రూ.25 వేలు ఆర్థిక సహకారం అందించాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు ట్రస్టు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించడమే కాక తల సేమియా వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా క్రమం తప్పకుండా రక్తాన్ని అందజేస్తూ వారి జీవితాలను కాపాడడం గొప్ప విషయమని కొనియాడారు. మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాలు మరియు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు చేయూత చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ విద్యాశాఖ తో పాటు వివిధ శాఖలకు చెందిన వ్యక్తులు తమ సంస్థలో సభ్యులుగా ఉన్నారని వారందరి సహకారంతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు దాతలు అందిస్తున్న సహకారంతో విద్య వైద్య తోపాటు గ్రామీణ అభివృద్ధి వంటి కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు ట్రస్టు హాస్పిటల్ ఎండి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి విరాళం అందించడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమం లో ట్రస్టు ఆసుపత్రి డైరెక్టర్ ఎస్.సి. హెచ్.రామకృష్ణ, స్వాతి, శ్రీనివాస్,అఖిల్, స్వామి,ప్రకాష్,భార్గవ్ సంస్థ కార్యదర్శి అలీమ్ కోశాధికారి చింతా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలతో వైసీపీలో నూతన ఉత్సాహం

● జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి



**విస్సన్నపేట,జూలై 25 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో గ్రామ కమిటీల ఏర్పాటుతో యువత మంచి జోష్ తో ఉన్నారని అదే జోష్ తో గ్రామపంచాయతీ జడ్పిటిసి మండల ప్రజా పరిషత్ ఎన్నికలలో భారీ విజయాలను సాధించే లక్ష్యంగా అడుగులు వేయడం జరుగుతుందని జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రథసారథి వైయస్ జగన్ మోహన రెడ్డి ఆదేశాలతో తిరువూరు నియోజకవర్గం ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ మరియు వైసీపీ పెద్దల ప్రోద్బలంతో కొండపర్వ గ్రామ వైసిపి పార్టీ అధ్యక్షునిగా గొట్టిపూళ్ళ చంద్రశేఖర్ బాబు కు ఏకగ్రీవ తీర్మానం ద్వారా నియామక పత్రం అందించినట్లు చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ యర్రా శ్రీను సెక్రటరీ పైడిపాల వెంకటేశ్వరావు తదితరులను కూడా ఏకగ్రీవ తీర్మానంతో ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశం లో విస్సన్నపేట మండల పార్టీ ప్రెసిడెంట్ ఓలేటి దుర్గారావు, కొండపురం గ్రామ సర్పంచ్ జి రమేష్ బాబు, వైస్ ఎంపీపీ గాజుల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు శిరసాని ప్రకాష్, విసన్నపేట వైసీపీ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఎన్ వి కుటుంబరావు, నియోజకవర్గం ఇంటి వెక్ష్యూవల్ ఫోరం ఇంచార్జ్ అనసాని లాలయ్య, మైనారిటీ నాయకుడు షేక్ బాజిబాబా, సోషల్ మీడియా కన్వీనర్ యస్. మంగయ్య వైసీపీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# నీటి వనరుల ఆక్రమణల తొలగింపుకు చర్యలు - జిల్లా రెవెన్యూ అధికారి



**మచిలీపట్నం,జూలై 25 (వార్తాప్రభ) :** జిల్లాలో కాలువలు, చెరువులు, డ్రెయిన్లు, వాగుల కట్టలు ఆక్రమణకు గురికాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు. శు క్రవారం మధ్యాహ్నం డిఆర్ఓ కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ సమావేశం నిర్వహించి నీటి కాలువల సంరక్షణపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఆక్రమణలు, దుర్వినియోగం వల్ల జలవనరులు అంతరించి దుష్పరిణామాలకు దారితీయకుండా నివారించేందుకు రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ, ఇరిగేషన్ శాఖల అధికారులు వాచ్ డాగ్ కమిటీ సభ్యులుగా అవసరమైన చర్య లు తీసుకోవాలని సూచించారు. జిల్లా రికార్డుల్లో నమోదైన చెరువులు, వాగులు, కాలువలు, డ్రెయిన్ల వంటి నీటి నిల్వ కేంద్రాలను పరిశీలించి ఇప్పటికే ఆక్రమణకు గురైతే వాటిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పెనమలూరు, చల్లపల్లి, గూడూరు, ఘంటసాల వంటి మండలాల పరిధిలో ఆక్రమణలకు సంబంధించిన ఫిర్యాదులు అత్యధికంగా ఉన్నాయని, అందుకు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి ఆక్రమణదారులకు నోటీసులిచ్చి చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాల లేనివారు అటువంటి స్థలాలలో నివసిస్తున్నట్లయితే ప్రభుత్వ పథకంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఖాళీ చేయించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బిఎస్ హేలా షారోన్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, జిల్లా పంచాయతీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# దేశ రాజధాని ఢిల్లీ లో ఎపిసిసి ఓబిసి ర్యాలీ

● పాల్గొన్న 26 జిల్లాల చైర్మన్ లు




**పెడన,జూలై 25 (వార్తాప్రభ) :** ఐక్య భారతం - సామాజిక న్యాయం - జనగణన హక్కు కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీ భాగిదారీ న్యాయ సమ్మేళనం న్యూఢిల్లీ టాకోట్రా స్టేడియంలో శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఓబీసీ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ఓబీసీ విభాగం చైర్మన్ పెడన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శొంఠి నాగరాజు నేతృత్వం వహించి మొత్తం 26 జిల్లాల ఓబీసీ చైర్మన్లు నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన నేతలు ముందుగా ఒక ర్యాలీని నిర్వహిస్తూ టాకోట్రా స్టేడియం వరకు పరేడ్ చేశారు. ఆపై జరిగిన సమావేశంలో జాతి జనగణన 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగింపు ఓబీసీ రాజకీయ సామాజిక ఆర్థిక హక్కుల సాధన వంటి ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీ హాజరై కీలక అభిప్రాయాలు వెల్లడించారు. వారు మాట్లాడుతూ ఓబీసీ లు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నా వారికి న్యాయం జరగలేదని కాబట్టి పార్టీ స్థాయిలో పాలన వ్యవస్థలో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్నదే కాంగ్రెస్ సంకల్పమని తెలిపారు. శొంఠి నాగరాజు మాట్లాడుతూ వైఎస్ షర్మిల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ఓబీసీ విభాగం దేశవ్యాప్తంగా గౌరవంగా నిలబడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణం. కాస్ట్ సెన్సస్ విద్య, ఉద్యోగాల్లో న్యాయం రాజకీయ ప్రాతినిధ్యం కోసం మా పోరాటం కొనసాగుతుంది. ఈ దిశగా ఈ సమ్మేళనం ఒక శుభారంభం. ఈ సమ్మేళనంలో ఏఐసీసీ ఓబీసీ విభాగ జాతీయ చైర్మన్ అనిల్ జైహింద్ గారు మాట్లాడుతూ ఒక్కొక్క రాష్ట్రంలో ఓ బి సి నేతల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణలు చేపట్టబోతున్నాం అని వెల్లడించారు.

# ముద్రగడ ఆరోగ్యంగా రావాలి

● పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో 1111కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు





**కిర్లంపూడి,జూలై 25 (వార్తాప్రభ) :** అనారోగ్యానికి గురైన మాజీ మంత్రి,పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని ఆరోగ్యం కుదుటపడి ఇంటికి రావాలని మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు ఆధ్వర్యంలో ముద్రగడ కుటుంబీకుల ఇలవేల్పు శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం 1,116 కొబ్బరి కాయలు ముద్రగడ అభిమానులు చేతుల మీదుగా కొట్టారు.ముందుగా ముద్రగడ సతీమణి పద్మావతి శ్రీ నూకాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టె కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పెంటకోట నాగబాబు మాట్లాడుతూ ముద్రగడ ఆరోగ్యం నిలకడగా ఉందని ముద్రగడ అభిమానులు ఎవరూ అధైర్య పడద్దని త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరుకుంటారని తెలిపారు.అలాగే కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో, శ్రీ వన దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో చిల్లంగి చింతల తోటలో ఉన్న శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ముద్రగడ అభిమానులు ఆయన ఆరోగ్యం కుదుటపడాలని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కిర్లంపూడి,చిల్లంగి,జగపతినగరం గ్రామాల్లో ఉన్న ముద్రగడ అభిమానులు పాల్గొన్నారు.

# వి ఎ ఎ లకు అవగాహనా సదస్సు..



**పెడన,జూలై 25 (వార్తాప్రభ) :** పెడన మండల గ్రామ వ్యవసాయ సహాయకులకు సమావేశం శుక్రవారం నాడు మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో జరిగింది. ఈ సీజన్ లో చేయవలసిన కార్యక్రమాల ప్రణాళిక ఈ పంట నమోదు ప్రక్రియ పంట భీమా పథకం గురించి వివిధ అంశాల గురించి చర్చించడమైనది.ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ అర్జా నగేష్ టీడీపీ అధ్యక్షులు శలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి సజ్జా జెన్నీ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్. ఓ .సీ అందజేత



**విజయవాడ పశ్చిమ,జూలై 25 (వార్తాప్రభ) :** కూటమి నేతలతో కలిసి అందజేసిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి లను (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్,40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య లతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. 40వ డివిజన్ బ్యాంక్ సెంటర్ కు చెందిన షేక్ నజీయ ( 38) గాల్ స్టోన్ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా 40 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పీవీ చిన సుబ్బయ్య ఎన్డీఏ కార్యాలయంలో ఎల్. ఓ .సీ కొరకు దరఖాస్తు చేశారు.వారికి రూ 1లక్ష 46 వేల ఎల్.ఓ.సీ ను ఎన్డీఏ కూటమినేతల తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఫణీంద్ర, నారాయణ, సురేష్, సంతోష్ సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటిద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**తిరువూరు,జూలై 25 (వార్తాప్రభ) :** మున్సిపల్ కమిషనర్ కే మనోజ విజ్ఞప్తి గత మూడు రోజులుగా కురుస్తున్న తేలకపాటి వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సీజనల్గా వచ్చే వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి మనము నివసించే ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలి ఇంటిలో వాడిన చెత్తను కాళీ ప్రదేశాలలో వెయ్యరాదు దోమల వృద్ధి చెంది దోమల దాడి వల్ల అనారోగ్యాలకు గురవుతాము ముఖ్య గమనిక ఖాళీ ప్రదేశాలు యజమానులు తప్పనిసరిగా మీ స్థలాల్లో ఉన్న చెట్లను నరికించి ప్రజా ఆరోగ్యం కాపాడటంలో సహకరించాలి అట్ల లేనియెడల మున్సిపల్ చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటాము ప్రజలందరూ జాగ్రత్తలు పాటించండి మన ఆరోగ్యం మనమే కాపాడుకుందాం

# శ్రీ కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళా పోలీసులు





**విజయవాడ పశ్చిమ,జూలై 25 (వార్తాప్రభ) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వన్ టౌన్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళా పోలీసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంతో ప్రాధాన్యత ఉన్న ఈ ఆలయంలో బెజవాడ కనకదుర్గమ్మ ఆలయంలో జరిగేలా ప్రతి పండుగ పర్వదినం సందర్భంగా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బెజవాడ కనకదుర్గమ్మ వారు పోలీసుల ఆదుపదుచుగా పూజలు అందుకొంటారు.ఆ నేపథ్యంలో అమ్మవారిని వన్ టౌన్ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించారు. దసరా ఉత్సవాల్లో బెజవాడ కనకదుర్గమ్మ కి పోలీసులు తరుపున పట్టువస్త్రాలు ఈ ఆలయంలోకి పూజలు నిర్వహించాకే ఇంద్రకీలాద్రిపై కి తీసుకెళతారు. అందుకే తొలి శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం ఇక్కడ మహిళా పోలీసులు పూజలు నిర్వహించారు.

# హెచ్.ముత్యాలంపాడు లో సుపరిపాలనలో తొలిఅడుగు



**జి.కొండూరు,జూలై 25 (వార్తాప్రభ) :** స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు ఆదేశాలమేరకు మండలం లోని హెచ్ ముత్యాలంపాడు గ్రామంలో టీడీపీ మండలపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్ , గ్రామ పార్టీ అధ్యక్షులు చల్లా బలరాం ,బూత్ కన్వీనర్ సరిపల్లి నాగమల్లేశ్వరరావు, మునీందర్ రావు, చల్లా సాంబశివరావు మిక్కిలి రవి ,సుబ్బారావు, పొనుగుమాటి బాబురావు, చందా కొండ పాల్గొన్నారు.

# మోడరన్ పెంటాతలన్ పోటీలలో సత్తా చాటిన నియా విజయ్



**గన్నవరం,జూలై 25 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలోని చిన్నఅవుటపల్లి గ్రామానికి చెందిన గోగులమూడి నియా సాహస విజయ్ జిల్లాస్థాయి మోడరన్ పెంటాతలాన్ (రన్నింగ్, ఫెన్సింగ్, స్విమ్మింగ్ ) పోటీలలో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. జూలై 25, 26 తేదీలలో విజయవాడలోని బ్లూమింగ్ డెల్ అంతర్జాతీయ పాఠశాలలో జరగనున్న తొమ్మిదవ రాష్ట్రస్థాయి మోడ్రన్ పెంటాదలేన్ పోటీలలో అండర్ 9 బాలికల కృష్ణాజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి నియా విజయ్ ని జిల్లాలోని ప్రముఖులు ఆంధ్ర కోకో అసోసియేషన్ అధ్యక్షులు తోటకూర శివరామకృష్ణ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ సంఘ సంయుక్త కార్యదర్శి ధనియాల నాగరా జు, ఆంధ్రప్రదేశ్ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కోట కృష్ణమోహన్, పోకతోట శివకృష్ణ, ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్, అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు గోగులమూడి విజయ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# వైశ్య బజారులో ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు.

**-రూ 41,650 ల నగదు, ఐదు సెల్ ఫోన్లు సీజ్.**

**చల్లపల్లి:అవనిగడ్డ,జూలై 25 (వార్తాప్రభ) :** చల్లపల్లి వైశ్య బజారులోని ఓ ఇంటిలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట శిభిరంపై శనివారం రాత్రి చల్లపల్లి పోలీసులు మెరుపుదాడి చేసిన ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. విశ్వసనీయ సమాచారం మేరకు అవనిగడ్డ డిఎస్పీ టి.విద్యశ్రీ పర్యవేక్షణలో చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో డిఎస్పీ స్పెషల్ టీం తో కలిసి చల్లపల్లి ఎస్ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో కలిసి స్థానిక వైశ్య బజారులోని ఓ ఇంటిలో నిర్వహిస్తున్న పేకాట శిభిరంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారివద్ద నుండి రూ 41,650ల నగదు, ఐదు సెల్ ఫోన్లు సీజ్ చేశారు.వారిపై ఏపి గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఈసందర్భంగా ఎస్ఐ పిఎస్వి సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

- 0866 2574454 నంబర్ తో ఏర్పాటు
- విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య

**విజయవాడ, జూలై 25 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో అల్ప పీడనం ప్రభావంతో విస్తారంగా కురుసున్న వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉన్నామని, నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 0866 2574454 నంబరుతో 24 గంటలూ పనిచేసే విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. డివిజన్ లో వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ఈ ఫోన్ నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని ఆర్డీవో చైతన్య కోరారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల ఆల్కహాల్ దుర్వినియోగంపై ఉక్కుపాదం

**-పకడ్బందీగా ఎథనాల్ రవాణా పర్యవేక్షణ**



**విజయవాడ,జూలై 25 (వార్తాప్రభ) :** పరిశ్రమల కోసం ఉద్దేశించిన ఎక్స్ట్రా న్యూట్రల్ ఆల్కహాల్ (ఇ ఎన్ ఎ ), రెక్టిఫైడ్ స్పిరిట్ (ఆర్ ఎస్ ), ఎథనాల్ దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిస్టిల్లరీల అధికారులతో ప్రత్యేక హైబ్రిడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ కమీషనరేట్ నుండి నేతృత్వం వహించారు. పరిశ్రమలు, ఇతర అవసరాల కోసం ఉత్పత్తి అవుతున్న ఆల్కహాల్ పక్కదారి పట్టకుండా అన్ని డిస్టిల్లరీల వద్ద కఠిన నిఘా పర్యవేక్షణను అమలు చేయాలని జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. డిస్టిల్లరీల ప్రాంగణాల్లో పూర్తిస్థాయి భద్రత, నిఘా చర్యలు ఉండాలనీ, సీసీటీవీ కెమెరాలు నిరంతరంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. ఎటువంటి 'షాడో ఏరియా'లు ఉండకూడదని, బయటకు వెళ్లే ఉద్యోగులను భద్రతా సిబ్బంది పూర్తిగా తనిఖీలు చేయాలనీ సూచించారు. ప్రతి రోజు స్టాక్ రీక్విన్సిలియేషన్ చేయాలనీ, బయటకు వెళ్లే ప్రతి కంటైనర్ సరైన ముద్రలు , తాళాలతో క్లోజ్ చేసినట్లు నిర్ధారించాలనీ స్పష్టం చేశారు. ఈఎన్ఏ నాణ్యత నిర్ధారణ కోసం నియమిత నమూనా సేకరణ చేయాలనీ, పరిశ్రమల కోసం పంపే ఎథనాల్ డెనేచర్ ప్రక్రియను అధికారులు స్వయంగా పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. అలాగే ఆల్కహాల్ తీసుకునే పరిశ్రమల యూనిట్లను ప్రత్యక్షంగా సందర్శించి, వినియోగానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ నియంత్రణ చర్యలకు నాయకత్వం వహిస్తున్న ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా..** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్సైజ్, సాధారణ పరిపాలన విభాగాల ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా సచివాలయం నుండి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ నిశిత పర్యవేక్షణలో పరిశ్రమల ఆల్కహాల్ వినియోగంపై పటిష్ట నియంత్రణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యవేక్షణలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతను, సాంకేతిక సమన్వయాన్ని ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. మీనా చొరవతో విభాగాల సమన్వయం, నిఘా మౌలిక సదుపాయాల పటిష్టీకరణ ద్వారా ఈ చర్యలకు వేగం పుంజుకుంటున్నాయి. పరిశ్రమల స్థాయి నుండి వినియోగ స్థాయికి వరకూ ఆల్కహాల్ గమనాన్ని ప్రభావవంతంగా పర్యవేక్షించేలా ఒక బలమైన, వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం, మౌలిక సదుపాయాల్లో మెరుగుదల, వ్యవస్థలో ఉన్న లోపాలను తొలగించే చర్యలను ప్రభుత్వ పరంగా చేపడతామన్నారు.

**ఏపీ చర్యలకు దేశవ్యాప్తంగా స్పందన..** ఇటీవల జరిగిన పాలకొల్లు నకిలీ మద్యం కేసు నేపథ్యంలో ఈ చర్యలు మరింత వేగం పుంజుకున్నాయి. ఇందులో 36 మంది అరెస్టు కాగా, 2,200 లీటర్లకు పైగా మళ్లించిన స్పిరిట్, నకిలీ మద్యం బాటిళ్లు, లేబుల్లు, ప్యాకేజింగ్ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో పరిశ్రమల వినియోగం పేరుతో పొందిన స్పిరిట్‌ను కల్తీ మద్యం తయారీకి దారి మళ్లించిన ఘటనలు బయటపడ్డాయి. ముఖ్యంగా తెలంగాణా లోని ఒక ఫార్మా సంస్థ కోవిడ్ సమయంలో పొందిన అనుమతులను దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. ముంబయిలోని సరఫరాదారుల నుంచి ఖాళీ బాటిళ్లు, బ్రాండెడ్ లేబుల్స్, క్యాప్స్ లాంటి వస్తువులు తెచ్చుకోవడం ద్వారా ఈ నెట్‌వర్క్ అంతర్రాష్ట్ర స్థాయిలో విస్తరించి ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఇతర రాష్ట్రాలు సైతం ఏపీను ఆదర్శంగా తీసుకుంటూ సలహాల కోసం సంప్రదిస్తున్నాయి. పరిశ్రమల ఆల్కహాల్ వినియోగంపై సామర్థ్యవంతమైన నియంత్రణకు ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ఏర్పాట్లు ఒక మోడల్‌గా నిలిచాయి. ఫలితంగా ముకేష్ కుమార్ మీనా నేతృత్వంలో పరిశ్రమల ఆల్కహాల్ నియంత్రణ పరంగా ఆంధ్రప్రదేశ్ దేశానికి మార్గదర్శకంగా నిలవనుంది.

**పరిశ్రమల ఆల్కహాల్‌పై రాష్ట్రాలకు హక్కులు - సుప్రీంకోర్టు తీర్పు..** జీఎస్టీ తర్వాత పరిశ్రమల ఆల్కహాల్‌పై నియంత్రణ, పన్ను విధింపు, శిక్ష విధించే హక్కులు తమకే ఉన్నాయని కేంద్రం భావించింది. అయితే 2024లో ఉత్తరప్రదేశ్ వర్సెస్ లలితా ప్రసాద్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఈ విషయంలో అందుకు భిన్నమైన స్పష్టత నిచ్చింది. తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఈ తీర్పులో పరిశ్రమలు ఇతర అవసరాల వినియోగానికి అవసరమైన ఆల్కహాల్ సరఫరా, నియంత్రణపై రాష్ట్రాలకు పూర్తి అధికారం ఉంటుందని స్పష్టం చేసింది.

# 41 వ డివిజనులో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ





**విజయవాడ పశ్చిమ,జూలై 25 (వార్తాప్రభ) :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 41వ డివిజన్ ప్రెసిడెంట్ వీధి వద్ద స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఎండి ఇర్ఫాన్ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ చంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ 41వ డివిజన్ విస్తృత స్థాయి సమావేశాలని నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంఛార్జ్ లు కేసరి కృష్ణా రెడ్డి, ఆయా డివిజన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బాబు మోసాలను, ప్రజలకు ఇచ్చిన బాండ్లు, వైయస్ జగన్ ప్రెస్ మీట్ ని టివిలో చూపించారు. ఇంటింటికి క్యూ ఆర్ కోడ్ తో వెళ్లి ప్రజలతో ఆ క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేపించి కూటమి మోసాలను వివరించాలని కోరుతూ క్యూ ఆర్ కోడ్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు అనేక హామీలు ఇస్తాడని ఎన్నికలు అయ్యాక వాటిని అమలు చేయకుండా నిధులు సరిపోవని, గత ప్రభుత్వాలపై నిందలు వేసి పక్కకు తప్పుకోవడం చంద్రబాబు కి అలవాటని అలాగే 2024 లో కూడా అనేక వాగ్దానాలు చేసాడని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వైసిపి హయాంలో ప్రతి గడపకు వెళ్లి ఇచ్చిన హామీలు అమలు చేసిన సంక్షేమ పథకాలు అందాయ లేదా అని ప్రజలనడిగి తెలుసుకొని రానివాళ్ళకి అక్కడికక్కడే పరిష్కారం చేసామన్నారు. ఎన్నికల ముందు టిడిపి నేతలు ఇంటింటికి తిరిగి జగన్ కి కంటే ఎక్కువ పథకాలు ఇస్తామని మోసపూరిత హామీలతో ప్రజల వద్దకు వెళ్లారని ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటె అంతమందికి అమ్మఒడి వస్తుందని, చదువు పూర్తయిన విద్యార్థికి నిరుద్యోగభృతి ఇస్తామని, 50 ఏళ్ళు దాటిన వారికీ పెన్షన్ వస్తుందని,18 ఏళ్ళు దాటితే ప్రతి మహిళకు నెల 15 వందలు ఇస్తామని ఈ పథకాలు అన్ని కలిపి ఎంత లబ్ది చేకూరుతుందో ముద్రించిన పత్రం ప్రజలకు ఇచ్చారని వాళ్ళు ఈ పథకాలు అర్హత పొందారని జూన్ 24 నుంచే ఈ పథకాలు ఇచ్చేస్తామని చంద్రబాబు పవన్ కళ్యాణ్ త్రికరణ శుద్దితో అన్నిసొంతకాలు పెట్టి పత్రాలు ఇచ్చారన్నారు. గతంలో చంద్రబాబు మాటలు చెప్పాడు ఇప్పుడు కాగితం రూపంలో ఇచ్చాడు ఈ సారి నిజంగా అమలు చేస్తాడని ప్రజలు నమ్మారని, జగన్ వస్తే సంవత్సరానికి లక్ష రూపాయలు వస్తాయని, చంద్రబాబు వస్తే రెండు లక్షల రూపాయలు వస్తాయని ప్రజలు నమ్మారన్నారు. దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి చంద్రబాబు వచ్చాడన్నారు. ఆ దొంగ హామీలన్నీ ప్రజలకు గుర్తుకు చేయడం కోసం చంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తుకుతెస్తూ పేరుతొ ఈ కార్యక్రమాన్ని చెప్పటడం జరిగిందన్నారు. ప్రజల వద్దకు వెళ్లి ఎన్నికల ముందు చంద్రబాబు పాత్రలలో పథకాలు వచ్చాయ లేదా అన్ని ప్రజలను అడిగి గుర్తుచేయాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిందని ఇప్పటి వరకు ఏ ఒక్క పథకం అమలు చేయలేదని తల్లికి వందనం అరకొరగా వేశారని వాటిలో కూడా కొంతమందికి 10 వేలు వచ్చాయంటున్నారని, కొంతమందికి 15 వేలు వచ్చాయంటున్నారని ఎవరికీ పూర్తిగా రాలేదన్నారు. క్యూ ఆర్ కోడ్ ని ప్రజల చేత స్కాన్ చేపించి చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మోసాల వల్ల ప్రజలకు కలిగిన నష్టాన్ని వివరించి అప్లోడ్ చేయాలనీ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. మహిళలకు నెలకు 15 వందలు ఇవ్వాలంటే ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్మాలని అచ్చం నాయుడు అన్నడని. ఎన్నికల ముందు హామీలు ఇచ్చేడప్పుడు తెలీదా అన్ని కూటమి నేతలని ప్రశ్నించారు. జగన్ గారి హయాంలో ఆంధ్రరాష్ట్రం శ్రీలంక లా మారింది అన్ని కూటమి నేతలు బురద జల్లారని కానీ జగన్ గారి హయాంలో 3 లక్షల కోట్లు అప్పు చేసాడని మొత్తం పథకాలన్ని అమలు చేసాడని కానీ కూటమి వచ్చిన సంవత్సరంలోనే 1 లక్ష 75 వేల కోట్ల రూపాయలు అప్పులు చేసారని ఏ పథకం కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. కోవిడ్ లాంటి క్లిష్ట పరిస్థితిలో ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన క్యాలెండర్ ప్రకారం పథకాలు అమలు చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి ని కొనియాడారు. ఇచ్చిన పథకాలు అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన వ్యక్తి చంద్రబాబు అన్ని దీనికి ఒత్తాసు పలికేది పవన్ కళ్యాణ్, బిజెపి అన్ని అన్నారు. వైసిపి హయాంలో గడప గడపకు చిత్తశుద్ధితో తిరిగి ప్రతి సమస్యని పరిష్కారం చేసామని కానీ నేడు సూపరిపాలన పేరుతో కూటమి నేతలు ప్రజలవద్దకు వెళ్ళినపుడు పెన్షన్ రాలేదని చెపితే నాకు తెలీదు అన్ని మాట దాటేసి వెళ్లిపోతున్నారన్నారు. తల్లికి వందనం రాలేదంటే తెలీదని, ఉచిత గాస్ రాలేదంటే తెలీదని, చేయూత రాలేదంటే తెలీదని కూటమి నేతలు చెబుతున్నారన్నారు. అదే వైసిపి హయాంలో అయితే ఆ వాలంటీర్ ని, సచివాలయ సెక్రటరీని సంబందించిన అధికారిని పిలిచి ఎందుకు రాలేదో అడిగి వాళ్ళకి వచ్చే విధంగా చర్యలు తీసుకునేవిధంగా ఆదేశించేవాళ్లమని అన్నారు. ఉచిత బస్సు పథకం ద్వారా హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చని గతంలో హామీ ఇచ్చారని కానీ నేడు జిల్లా పరిధిలోనే ఉచితంగ ప్రయాణించవచ్చని సన్నాయి నొక్కుడు నొక్కుతున్నారన్నారు. ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన హామీలను, బాండ్లను చూపించి ప్రశ్నించే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ హోదాలలో పదవులు పొందిన వారు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ సిద్ధార్థ విద్యాలయాల లో పోక్సో పై అవగాహన సదస్సు






**హనుమాన్ జంక్షన్,జూలై 25 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ సిద్ధార్థ విద్యాలయంలో ఫోక్సో చట్టంపై స్కూల్లో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు హనుమాన్ జంక్షన్ పోలీసు వారు అవగాహన కల్పించారు. ఈరోజు సాయంత్రం మూడున్నర గంటలకు హనుమాన్ జంక్షన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఎస్ ఐ ఎన్ ప్రశాంతి మరియు ఏ ఎస్ ఐ కనక రాజు ఆధ్వర్యంలో 8 9 10 తరగతిలో పిల్లలకు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. గుడ్డు టచ్ బ్యాడ్ టచ్ పైన కూడా పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ పైన కూడా పిల్లలకి తెలియనటువంటి కొన్ని విషయాలు అవగాహన కల్పించడం జరిగింది. ఏ ఎస్ ఐ కనకరాజు మాట్లాడుతూ ఆడపిల్లలు ఏరకంగా ఉండాలి ముఖ్యంగా తల్లిదండ్రుల దగ్గర ఎట్లా ఉండాలి ఏది గుడ్ టచ్ ఏది బ్యాడ్ టచ్ అర్థమయ్యేలాగా వివరించారు.అవసరమైతే ఇబ్బంది కలిగితే వెంటనే పోలీస్ స్టేషన్ కి ఫోన్ చేయాలి, తల్లిదండ్రులకు చెప్పాలి, మీకు తరగతి గదిలో ఉన్నటువంటి మీ ఇబ్బందిని మీ టీచర్స్ కి చెప్పి ప్రయత్నం చేసే విధంగా ఉండాలి. భయపడుతూ జీవితాన్ని గడపద్దని ప్రత్యేకంగా ఎస్ ఐ ప్రశాంతి పిల్లలకు సూచించారు. ఆడపిల్లలు చాలా జాగ్రత్తగా సమాజంలో ఉండాలి ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సప్ ద్వారా గాని ఫోటోలు తీసి బయట వాళ్లకి పెట్టుకోకుండా మీయొక్క సీక్రెట్స్ ని మీ స్నేహితులు, మీ బంధువులకు కి ఎట్టి పరిస్థితిలో కూడా పెట్టుకోకుండా వాటి పైన ప్రత్యేకమైనటువంటి అవగాహన కల్పించుకుని కొంత నాలెడ్జి తెలుసుకొని మీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి వీరమాచినేని ధనలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలి, చదువుతోపాటు, టీచర్స్ దగ్గర నుంచి మంచి క్రమశిక్షణ తల్లిదండ్రుల దగ్గర మంచి ప్రవర్తన సమాజంలో మంచి అవగాహన ఎవరితో ఎలా ఉండాలి ఎట్లా మెలగాలి అనే విషయాలే కాకుండా ఎటువంటి ఆహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారనేది ప్రత్యేకంగా తెలుసుకుని ఆహార నియమాలు పాటిస్తూ అందరూ మంచి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పేరెంట్స్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కూడా కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో వ్యాపార రంగం పుంజుకుంది

- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- బస్టాండ్ ఆవరణలో శ్రీ బాలాజీ షిర్డి హెూటల్ ప్రారంభం
- హెూటల్ ను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్





**విజయవాడ పశ్చిమ,జూలై 25 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వంలో వ్యాపారస్తులు వ్యాపారం చేయటానికి భయపడే పరిస్థితి వుండేది..ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యాపార రంగం పుంజుకుంది. రాష్ట్రం అభివృద్ధి పథం వైపు పయనిస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టాండ్ ఆవరణలో కాళీమాత గుడి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ బాలాజీ శిరిడి షిర్డి హెూటల్ ప్రారంభత్సోవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ లతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ ఈ హెూటల్ ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ శిరిడి క్యాంటీన్ ప్రోపరేటర్ దస్తగిరి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ప్రముఖ వ్యాపారవేత్త కోగంటి సత్యం, మాజీ ఫ్లోర్ లీడర్ ఎరుబోతు రమణ,మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్,క్లస్టర్ ఇన్ ఛార్జ్ యెదుపాటి రామయ్య, కో క్లస్టర్ పేరబత్తుని రమణ, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు, చిన్న సుబ్బయ్య, టిడిపి నాయకులు లుక్కా సాయిరామ్ గౌడ్, నాగోతి రామారావులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం



**విజయవాడ పశ్చిమ,జూలై 25 (వార్తాప్రభ) :** రక్తదానం మహాదానం అని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని శుక్రవారం ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటికీ రక్తం సకాలంలో అందక ప్రాణాలో కోల్పోతున్న వారి సంఖ్య గణనీయంగా ఉందన్నారు. అవకాశం, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయటానికి ముందుకు రావాలని సూచించారు. విద్యార్థులు ఈ విధమైన సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలని సూచించారు, కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్, ఎన్ఎస్ఎస్ పీవో బీ శ్రీకాంత్‌రెడ్డి, కోఆర్డినేటర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి సి హెచ్ ఎస్ జిల్లా అధికారి డాక్టర్ పాల్ సతీష్.





**ఏలూరు జిల్లా నూజివీడు,జూలై 25 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని విభాగాలను, ఓ పి,రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలు,శానిటేషన్ ఇంకా మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రి పైన నూతనంగా నిర్మిస్తున్న ప్రత్యేక రూములను దురదగ దిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ (ఎబిడిఎం) ద్వారా పేషంట్ మెడికల్ హెల్త్ కు సంబంధించి పూర్తి వివరాలు ఇందులో పొందుపరచడం జరుగుతుందని తద్వారా మెరుగైన వైద్యం అందించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ పద్మజారాణి డాక్టర్లు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

- అవసరమైన ప్రాంతాలలో సహాయ చర్యలు కేంద్రాలు పక్కాగా ఏర్పాటు చేయాలి
- త్రాగునీరు, పారిశుధ్యం,విద్యుత్ సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు,జూలై 25 (వార్తాప్రభ) :** ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఏలూరు జిల్లా అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితిపై అధికారులను శుక్రవారం మంత్రి పార్థసారధి ఫోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షం కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా మండల అధికారులు సమన్వాయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ,రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్,అగ్రికల్చర్, ఇరిగేషన్,పంచాయతీరాజ్, ఆర్%డ%బి, అధికారులందరూ అప్రమత్తతో ఉండి సమన్వయంతో పని చేసి నివారణ చర్యలు నిర్వహించాలన్నారు. భారీ వర్షాల కారణంగా వాగులు, కల్వర్టులు, కాజ్ వే ల వద్ద వరద నీటి ఉధృతి కారణంగా ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, , త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నూజివీడు నియోజకవర్గంలో ఉద్యానవనాలు, తదితర పంట నష్ట వివరాలు పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయలన్నారు. భారీ వర్షాల కారణంగా చెట్లు కూలి రవాణా సౌకర్యాలకు అంతరాయం కలగకుండా తక్షణమే చెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనుక్షణం ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి పార్థసారధి ఆదేశించారు.

# శ్రీవారిపై అచంచలమైన భక్తి ...

## -పేదలంటే అపారమైన ప్రేమ కలిగిన జననేతకు ఘనంగా జన్మదిన వేడుకలు



**తిరుపతి,జూలై 25 (వార్తాప్రభ) :** ఆయనకు శ్రీవారిపై అపారమైన భక్తి, నిత్యం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి సేవలో తరిస్తుంటారు. అంతేకాదండోయ్ దేవుడు పై ఎంత భక్తి ఉందో అంతకంటే ఎక్కువ పేదలంటే అభిమానం. నిత్యం పేదలకు ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేస్తుంటారు .ఆయన ఎవరో కాదు మన కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ , ప్రముఖ పారిశ్రామికవేత కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయల్. శుక్రవారం ఆయన జన్మ దినోత్సవ సందర్భంగా తిరుపతి నగరంలో పలు సేవా కార్యక్రమాలలో చేపట్టారు. అందులో భాగంగా శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా డాక్టర్ పి సి రాయల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా డాక్టర్ పి సి రాయల్ మాట్లాడుతూ వాకర్ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి రోజు అందరూ వాకింగ్ చేయాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలియజేశారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమలలో అన్నదానం ట్రస్ట్ కార్యక్రమానికి డాక్టర్ పి సి రాయల్ జన్మదిన పురస్కరించుకొని 10 లక్షల రూపాయలు విరాళంగా అందించడం జరిగింది. అదేవిధంగా గాంధీ రోడ్ లోని కస్తూరి గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయంలో డాక్టర్ పి సి రాయల్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై టీటీడీ పాలక మండల సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు సామాజిక శ్రీనివాస్ తో కలిసి కేక్ కట్ చేసి తన జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు.అనంతరం వెయ్యి మంది పేదలకు అన్నదాన కార్యక్రమం చేశారు . .ఈ సందర్భంగా డాక్టర్ పి సి రాయలు మాట్లాడుతూ నా జన్మదిన వేడుక సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు .గత 20 సంవత్సర ములుగా అనేక నిరంతర కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా పేద ప్రజలకు, విద్యార్థులకు, పేద బడుగు బలహీన ప్రజల కు అనేక కార్యక్రమాలు చేస్తామని ఆయన గుర్తు చేశారు .అదేవిధంగా సాయంత్రం తిరుపతిలోని చెప్పి ఆడిటోరియం నందు కస్తూరిగా గాంధీ కేంద్ర ట్రస్ట్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరరావు హాజరై ట్రస్ట్ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో సినీ హీరోయిన్ నిరోష ,స్థానిక నాయకులు ఎమ్మెల్ నాయుడు, విజయకు మార్ దేవరాజు ,ఉమాపతి, డాక్టర్ రెడ్డప్ప ,డాక్టర్ ఏఆర్ రెడ్డి ,ఉదయగిరి, కృష్ణమూర్తి, బండి మధుసూదన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి ,విజయభాస్కర్ రెడ్డి, ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపత్కాలంలో ఉన్న పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుంది

## –తమ సమస్య విన్న గంటల వ్యవది లోనే ఆర్థిక సాయం



**మచిలీపట్నం,జూలై 25 (వార్తాప్రభ) :** స్థానిక గోడుగుపేట కు చెందిన జొన్నలగడ్డ సూర్యనారాయణ (సూరి బాబు) కి గుండె సంభంధిత వ్యాధి తో బాధ పడుతున్న విషయాన్నికృష్ణ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొండి కృష్ణ యాదవ్ దృష్టి కి తీసుకెళ్లారు.వారు మంత్రి కొల్లు రవీంద్ర తెలియజేయగా మంత్రి తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సూరిబాబు మెరుగైన చికిత్స కోసం వారి కుటుంబానికి 3 లక్షల రూపాయిల ఎల్ వో సి చెక్కును రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ నాలిమాదవరావు తదితరులు పాల్గొన్నారు. తమ సమస్య విన్న గంటల వ్యవది లోనే తక్షణమే స్పందించి ఆర్థిక వెసులుబాటు కల్పించిన ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు కి ,పవన్ కళ్యాణ్ కి ,లోకేష్ బాబు కి మరియు తక్షణమే స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర కి, రొండి కృష్ణ యాదవ్ లకు సూరీ బాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.

# వర్షాన్ని సైతం లెక్కచేయని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య....





**పెనుగంచిప్రోలు, జూలై 25 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని, లింగగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ఇంటింటికీ తిరుగుతూ.ఏడాదిలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలని కరపత్రాల రూపంలో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయి అని అన్నారు. ఇది మంచి పాలనకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలోలి టీడీపీ మండలాధ్యక్షుడు చింతల సీతారామయ్య, నాయకులు మురుకుట్ల వెంకటేశ్వరరావు (బొజ్జయ్య), మురుకుట్ల వెంకటేశ్వరరావు(బక్కయ్య), మాదినేని వెంకట్రావు ఏనుగుల వెంకటరెడ్డి (బాబు), క్లస్టర్ చుంచు రమేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు లను మూడేళ్లో పూర్తి చేస్తాం

- విజయవాడ మెట్రో రైల్ కు నేడో, రేపో టెండర్లు పిలుస్తాం
- పి. నారాయణ, మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి





**విజయవాడ,జూలై 25 (వార్తాప్రభ) :** మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. శుక్రవారం లెనిన్ సెంటర్ లోని సీఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ 2014 ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం విశాఖపట్టణం, విజయవాడలలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ఫీజుబుల్టీ రెపోర్టు స్టడీ చేయడానికి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కేంద్రం అనుమతించిన మేరకు మెట్రో రైల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ముందుగా విశాఖపట్టణంలో మెట్రో రైల్ కు టెండర్లు ఇవ్వడం జరిగిందని, నేడో, రేపో విజయవాడ మెట్రోకు టెండర్లు పిలవటం జరుగుతుందన్నారు. కేంద్రం మెట్రో రైల్ నిర్మాణానికి పాలసీ మార్చిందని మారిన పాలసీ ప్రకారం మెట్రో నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అందుకనుగుణంగా నిన్న జరిగిన కేబినెట్ భేటీలో మెట్రో రైల్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 20 శాతం, కేంద్రం వాటాగా 20, మిగతాది కేంద్రం అనుమతితో సాఫ్ట్ లోన్ ను 30 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీ రేటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి కేంద్రం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పీజుబులిటీ చేపట్టి మెట్రో రైల్ నిర్మాణాన్ని చేపట్టకుండా పక్కన పడేసిందన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. ఇవాళ ప్రపంచవాప్తంగా ట్రాఫిక్ సమస్య ఉందని దానికి పరిష్కారంగా మెట్రో రైల్ల నిర్మాణాలను బెంగళూరు, హైద్రాబాద్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందన్నారు. మిక్స్ డ్ డబుల్డ్ పర్మిషన్స్ ను ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందని క్రింది అంతుపులో పార్కింగ్, మొదటి అంతస్తులో కమర్షియల్ నిర్మాణాలు, రెండో అంతస్థులో రెసిడెన్షియల్ గా ఉండేలా పర్మిషన్స్ ఇవ్వడంతో వాక్ టూ వర్క్ లా పరిస్థితులు మారిపోతున్నాయన్నారు. జంక్షన్స్ వద్ద ట్రాఫిక్ కు ఏవిధమైన ఆటంకాలు ఏర్పడకుండా మొదటి ఫ్లైఓవర్ పై ట్రాఫిక్ వాహనాలు, రెండో ఫ్లైఓవర్ పై మెట్రో ట్రైన్ వెళ్లేలా నిర్మాణాలు ఉంటాయని దీనివల్ల వాహనాదారులకు ఏ విదమైన ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా ప్రయాణించవచ్చున్నారు. విశాఖపట్టణం మెట్రో రైల్ నిర్మాణాలు విశాఖపట్టణం మహానగర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెండు పేజీల్లో పనులు చేపట్టడం జరుగుతుందని మొదటి పేజ్ లో మొత్తం 46 కిమీ మెట్రో లైన్ నిర్మాణం 42 స్టేషన్లతో మొత్తం రూ. 11,490 కోట్ల అంచనాతో మూడు క్యారిడార్ల లో మెట్రో రైల్ నిర్మాణం. మొదటి కారిడార్ ను స్టీల్ ప్లాంట్ గేటు నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.40 కిమీ మెట్రో లైను 29 స్టేషన్ల తో నిర్మాణం... రెండో కారిడార్ గురుద్వారా జంక్షన్ నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకు 5.7 కిమీ మెట్రో లైను ఆరు స్టేషన్ల తో నిర్మాణం, కారిడార్ మూడు ను తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకు 6.75 కిమీ మెట్రో లైను 7 మెట్రో స్టేషన్లతో నిర్మాణాలు చేపట్టనున్నారు. విజయవాడ మెట్రో ను రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్డీఏ) ఆధ్వర్యంలో మొదటి పేజ్ ను రూ. 10,118 కోట్ల అంచనా వ్యయంతో 32.40 కిమీ మేర నిర్మాణం. మొదటి కారిడార్ ను 25.9 కిమీ ను పండిట్ నెహ్రూ బస్టేషన్ నుంచి గన్నవరం ఎయిర్ పోర్టు వరకు రెండో కారిడార్ ను పండిట్ నెహ్రూ బస్టేషన్ నుంచి పెనమలూరు వరకు చేపట్టనున్నారన్నారు. విశాఖ, విజయవాడ మెట్రో రైల్ల నిర్మాణం, పర్యవేక్షణ, సాంకేతిక సహకారం కోసం కన్సల్టెన్సీతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణా రెడ్డి ల మధ్య అవగాహన ఒప్పందాన్ని మంత్రి నారాయణ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు చేసిన ప్రతినిధులు. విజయవాడ మెట్రో డిజైన్ లు, సాంకేతికత, పనుల పర్యవేక్షణ కు టిప్సాతో, విశాఖ కు శిస్ట్రా కన్సల్టెన్సీలతో ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగింది.. అమరావతి రాజధాని రైతులకు జరీబు భూములకు రూ. 50,000, నాన్ జరీబు భూములకు రూ. 30,000 చెల్లించడం జరిగిందన్నారు. 18,638 మంది రైతులకు రూ. 163.67 కోట్లను చెల్లించడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని రాజధాని రైతులను కోరారు. బ్యాంకు ఇబ్బులు, ఎకౌంట్స్ ఇబ్బందులతో ఇంకా కొద్దిమందికి డబ్బులు వారి ఎకౌంట్లలో జమ కాకపోయినా త్వరలోనే వాటిని కూడా సరిచేసి అందిస్తామన్నారు. ఏపీ సచివాలయంలో తాత్కాలికంగా పనిచేస్తున్న స్కావెంజర్స్, స్వీపర్స్ కు రాజధాని ప్రాంతంలో అందించే పెన్షన్ ను ప్రభుత్వం ఇచ్చే విదంగా ఆదేశాలు ఇచ్చామన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్

## -కాన్సుల్ జనరల్ సమక్షంలో 'ఆక్స్ ఎయిర్' పరిశ్రమతో ఎంఓయు





**తిరుపతి,జూలై 25 (వార్తాప్రభ) :** ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ శ్రీమతి సిలై జాకి, తమ అధికారుల బృందంతో కలిసి శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలపై సమగ్ర ప్రదర్శన ఇచ్చారు. వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, సామాజిక మౌళిక సదుపాయాలు, శ్రీసిటీలో పరిశ్రమల ఏర్పాటు వలన ఒనగూరే నిర్దిష్ట ప్రయోజనాలను వివరించారు.కాన్సుల్ జనరల్ తో చర్చల సందర్భంగా పారిశ్రామిక అభివృద్ధి గురించి వివరించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, 31 దేశాలకు చెందిన 240 కి పైగా పరిశ్రమలు ఇక్కడ స్థాపించాయన్నారు. విభిన్న రంగాలలో పెట్టుబడి అవకాశాల కోసం అన్వేషిస్తున్న కంపెనీలకు శ్రీసిటీ అత్యంత విలువైన పెట్టుబడి గమ్యస్థానంగా మారిందన్న ఆయన, శ్రీసిటీలోని వెంచర్ ఆటోమోటివ్ ఇండియా పరిశ్రమ (ఆస్ట్రేలియా ఉమ్మడి భాగస్వామ్య కంపెనీ) ఉనికి ఇందుకు రుజువుగా పేర్కొన్నారు. ప్రపంచ శ్రేణి మెట్రో రైళ్లను తయారు చేసే శ్రీసిటీలోని ఆల్‌స్టామ్ కంపెనీ , మొట్టమొదటి పూర్తిస్థాయి ఆటోమేటెడ్ మెట్రో రైళ్లను సిడ్నీ మెట్రోకు సరఫరా చేయడం భారతదేశం–ఆస్ట్రేలియా పారిశ్రామిక సహకారంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ఈ సందర్శన ఆస్ట్రేలియాకు చెందిన మరిన్ని పెట్టుబడులు శ్రీసిటీకి రావడానికి మార్గం సుగమం చేస్తుందని డాక్టర్ సన్నారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీసిటీ వ్యాపారానుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, భారతదేశంలో తాను పర్యటించిన అత్యుత్తమ వ్యాపార కేంద్రాల్లో శ్రీసిటీ ఒకటిగా ప్రశంసించారు. ప్రపంచ తయారీ అవసరాలకు ధీటుగా ఉత్తమ ప్రణాళిక, ఆవిష్కరణ, వ్యాపార అవకాశాలు కలిగిన పారిశ్రామిక కేంద్రం శ్రీసిటీగా ట్రేడ్ & ఇన్వెస్ట్మెంట్ కమీషనర్ నాథన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో కీలకాంశంగా, కాన్సుల్ జనరల్ సమక్షంలో శ్రీసిటీలో పరిశ్రమ ఏర్పాటుకు ఆస్ట్రేలియాకు చెందిన ఇంజనీరింగ్ సంస్థ ఆక్స్ ఎయిర్ ప్రెజర్ వెసెల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు శ్రీసిటీ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడే వివిధ గ్యాస్ లను నిల్వ చేసే అధిక పీడన ట్యాంకులను ఈ కంపెనీ తయారు చేస్తుంది. ఇంకా ఈ పర్యటనలో భాగంగా కాన్సుల్ జనరల్ శ్రీసిటీ పరిసరాలను వీక్షించడంతో పాటు వెంచర్ పరిశ్రమను సందర్శించి ఉత్పత్తుల తీరును పరిశీలించారు. శ్రీసిటీ కీలక భూమికగా ఇరుదేశాల ద్వైపాక్షిక ఆర్థిక, పారిశ్రామిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి ఈ సందర్శన ప్రభావితం చేస్తుంది.

# పేదరిక నిర్మూలనే పీ - 4 లక్ష్యం




**ఇబ్రహీంపట్నం,జూలై 25 (వార్తాప్రభ) :** పేదరిక నిర్మూలనే పీ – 4 లక్ష్యమని కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు అన్నారు. కొండపల్లి పట్టణ పరిధిలోని సచివాలయంలో పీ – 4 వార్డు సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు, బంగారు కుటుంబాలు – మార్గదర్శిల గురించి వివరించారు. పీ – 4 జాబితాను ప్రదర్శించి ధ్రువీకరణపై చర్చించారు. స్థానిక కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన యార్లగడ్డ



**గన్నవరం,జూలై 25 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 14.30 లక్షల ఎల్ఓసిలు, చెక్కులను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రోగుల కుటుంబ సభ్యులకు అందజేశారు. గన్నవరం మండలం తెంపల్లి గ్రామానికి చెందిన మెరుగుమాల రంగమ్మ కు రూ.2.50 లక్షలు, బుద్ధవరం గ్రామానికి చెందిన తాడిశెట్టి పల్లవికి లక్ష రూపాయలు, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామానికి చెందిన పుండ్రోతు వాన్స్ కు రూ.8లక్షలు, బాపులపాడు మండలం ఏ సీతారాంపురం గ్రామానికి చెందిన ములుగు మాటి ఎవంత్ కు రూ.80వేలు, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన తంగళ్ళమూడి ప్రేమ్ చంద్ కు రూ. 2లక్షలు చొప్పున వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసిలు, చెక్కులు మంజూరు కాగా శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు వీటిని రోగుల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి వరమని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. పేద రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మల్లేశ్వరం లోఅభివృద్ధి పనులకు శాసనసభ్యులు కృష్ణప్రసాద్ శంకుస్థాపన...



**కృత్తివెన్ను,జూలై 25 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముజలవనరుల శాఖ ఆధ్వర్యంలో పెడన నియోజకవర్గనికి ఓ & ఎం గ్రాంటు క్రింద 2025–2026 సంవత్సరానికి అనుమతి పొందిన 94 పనులు రూ?318.18 లక్షలు మరియు హై ప్రయారిటీ పనులలో అనుమతి పొందిన 8 పనులు విలువ రూ.154.94 లక్షలు మరియు ఎఫ్.డి.ఆర్. పనులలో అనుమతి పొందిన 4 పనులు రూ.13.80 లక్షలు విలువగల పనులకు శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, డీసీ చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



**ఇబ్రహీంపట్నం,జూలై 25 (వార్తాప్రభ) :** మొక్కలు నాటి వాటిని సంరక్షించటం ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా భావించాలని కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇన్ చార్జి ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా అన్నారు. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన గ్రీన్ పాస్ పోర్టులు (అమ్మ పేరుతో ఒక మొక్క)ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు లేకుండా మానవ మనుగడ సాధ్యం కాదన్నారు. ఆరోగ్యానికి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు విరివిగా నాటాలన్నారు. చెట్లను నరికి వేయడం వల్ల వాతావరణంలో అసహజ మార్పులు సంభవిస్తాయన్నారు. రెండు నెలలకు ఒకసారి నాటిన మొక్కల సంరక్షణ, పెరుగుదల స్థితిని నమోదు చేయడానికి ఈ గ్రీన్ పాస్ పోర్ట్ లు ప్రభుత్వం అందించినట్లు తెలిపారు.

# పీ-4 మోడల్ లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

## –రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

(మొదటిపేజీ తరువాయి)



మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016–19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు.

**ప్రజా భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ..** ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున్న అందజేశామన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ–4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు.

**ఈ మెయిళ్లతో సంప్రదింపులు..** కార్పొరేట్ కు ధీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించొచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణంతో పాటు లైబ్రరీలు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా అందజేయొచ్చునన్నారు. హాస్టళ్ల పరిసరాలను సుందరీకరణకు కూడా దాతలు ముందుకు రావొచ్చునన్నారు. నిర్మాణాలు, మెటీరియళ్లపై దాతలు పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింత మంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు directorapbcwelfare@gmail.com మెయి ల్ కు గాని, 6300876401, 7989344521 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# రాజధానిపై కొంతమంది చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దు

● మూడేళ్లలో మాట ఇచ్చిన విధంగా అమరావతి నిర్మాణం వందశాతం పూర్తి చేస్తాం ● వచ్చే మార్చి నాటికి ప్రభుత్వ భవనాలతో పాటు అవసరమైన వసతులు కల్పన పూర్తి ● గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ కు - ఏపీకి మధ్య రిలేషన్స్ దెబ్బతిన్నాయి ● సింగపూర్ పర్యటనతో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర తొలగించే ప్రయత్నాలు చేస్తాం ● అమరావతి పర్యటన తర్వాత మీడియాతో మంత్రి నారాయణ.......



(మొదటిపేజీ తరువాయి)

వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు రోడ్లు,తాగునీరు,డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది.. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్సిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి...ముందుగా ఈ రెండు యూనివర్శిటీలు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురానున్నాయి...అలాగే ఈ రెండు యూనివర్శిటీలు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటుచేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు.

మంత్రి నారాయణ.

**రైతుల ప్లాట్లలో త్వరలో అభివృద్ధి పనులు...** రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు...వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని....ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు...360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు టెండర్లు పూర్తయ్యాయి...కొండవీటి వాగు,పాలవాగు,గ్రావిటీ కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు.

**సింగపూర్ ప్రభుత్వాన్నీ వేధించిన వైసీపీ..** గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014–19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం..దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి...సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయన్నారు.

# అధికారులూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండండి..

● అల్పపీడనం ప్రభావంతో కురిసే భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి ● కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జూలై 25 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వచ్చే మూడురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వివిధ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ మేరకు శుక్రవారం ఆయన అధికారులకు తాజా ఆదేశాలు ఇచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ మండల, డివిజన్, జిల్లాస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. ఇళ్లలోకి నీళ్లు వచ్చే పరిస్థితి లేకుండా చూడాలని సూచించారు. అవసరం మేరకు తక్షణం స్పందించేందుకు వీలుగా ఇప్పటికే రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్ డీ ఆర్ ఎఫ్ ) బృందం నగరంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసే 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. డివిజన్ల స్థాయిలోనూ ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేసి నిరంతరం పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించినట్లు తెలిపారు.ఎక్కడైనా చెట్లు పడిపోతే వెంటనే తొలగించేలా క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, నిత్యవసర సరుకులు పంపిణీపై ప్రధానంగా దృష్టి సారించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

# ఉమ్మడి జిల్లాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించిన సర్కార్

**హైదరాబాద్,జూలై 25 (వార్తాప్రభ) :** :తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు పదిమంది ప్రత్యేక ఆఫీసర్లుగా ఐఏఎస్ లను నియమించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సి.హరికిరణ్, నల్గొండకు అనిత రామచంద్రన్, హైదరాబాద్ కు ఇలంబర్తి, ఖమ్మం జిల్లాకు కె.సురేంద్ర మోహన్, నిజామాబాద్ కు హనుమంతు, రంగారెడ్డికి దివ్య, కరీంనగర్ కు సర్ఫరాజ్ అహ్మద్, మహబూబ్ నగర్ కు రవి, వరంగల్ కు కె. శశాంక, మెదక్ జిల్లాకు ఎ.శరత్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టండి

● గేమ్ ఛేంజర్ గా 'కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్' ● ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో అపార అవకాశాలు ● 'తైవాన్' పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

అని చెప్పారు. 'అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణ పారిశ్రామికాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది. కస్టమైజ్డ్ ల్యాండ్ పార్సిల్స్, ప్లగ్ అండ్ ప్లే యూనిట్స్, నైపుణ్య మానవ వనరులు, సమర్థవంతమైన నాయకత్వం, స్థిరమైన ప్రభుత్వం, భౌగోళిక పరిస్థితులు పారిశ్రామికాభివృద్ధికి ఊతమిస్తున్నాయి. టెక్స్ టైల్స్, టెక్నికల్ టెక్స్ టైల్స్, ఎలక్ట్రానిక్స్ సిస్టం డిజైన్ అండ్ మానుఫ్యాక్చరింగ్(ఈఎస్ డీఎం), సస్టైనబుల్ మానుఫ్యాక్చరింగ్, ఇన్నోవేషన్ అండ్ ఆర్ అండ్ డీ తదితర రంగాల్లో తైవాన్ కంపెనీలకు తెలంగాణ అనుకూలంగా ఉంటుంది' అని పేర్కొన్నారు. తైవాన్ పారిశ్రామికవేత్తలు ముందుకొస్తే 'తెలంగాణ %–% తైవాన్ మాన్యుఫాక్చరింగ్ జోన్', ప్రత్యేక టెక్స్ టైల్ క్లస్టర్ లను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. టెక్స్ టైల్ రంగం అభివృద్ధికి టీటీఎఫ్ తో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, రాష్ట్ర టెక్స్ టైల్స్ డైరెక్టర్ ధరణి, టీటీఎఫ్ సెక్షన్ చీఫ్ ఆర్థర్ చియాంగ్, తైవాన్ కు చెందిన టైనాన్ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్, లీలీ గ్రూప్, ఆల్మేమీ తైవాన్ లిమిటెట్, సింగ్ యోంగ్ హో ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్, ఫార్ ఈస్టర్న్ న్యూ సెంచరీ కార్పోరేషన్, లిటిల్ కింగ్ గ్లోబల్ కంపెనీ లిమిటెడ్, యూ బింగ్ ఎంటర్ ప్రైజ్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# టైప్-1, టైప్-2 డయాబెటిస్ కాదు..

## మధుమేహం ఐదు రకాలు, వాటికి కారణాలివీ..




రస్తుతం పెద్ద సంఖ్యలో ప్రజలు బాధపడుతున్న సమస్య మధుమేహం (షుగర్). ఇందులో రెండు రకాలు ఉంటాయని ఇప్పటివరకు అందరికి తెలుసు. ఒకటి వంశపారంపర్యం, జన్యుపరంగా వచ్చే టైప్–1 డయాబెటిస్ కాగా.. రెండోది మన జీవన శైలి, బహిర్గత కారణాలతో వచ్చే టైప్–2 డయాబెటిస్. కానీ మధుమేహం వచ్చేందుకు గల కారణాలు, ఇతర అంశాలను విశ్లేషించిన స్కాండినేవియా శాస్త్రవేత్తలు.. మధుమేహంలో ఐదు రకాలను ప్రతిపాదించారు. దానివల్ల మధుమేహం నిర్ధారణ నుంచి.. చికిత్స వరకు చాలా సులువుగా ఉంటుందని వారు చెబుతున్నారు. మరి ప్రస్తుతం మధుమేహంలో ఉన్న రకాలు.. కొత్తగా శాస్త్రవేత్తలు చెబుతున్న రకాలు, కారణాలు ఇతర అంశాలను పరిశీలిద్దాం.. రక్తంలో గ్లూకోజ్ (చక్కెర) స్థాయిలు పరిమితికి మించి ఎక్కువగా ఉండడాన్నే మధుమేహంగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం దీనిని రెండు రకాలుగా వర్గీకరించారు. ఒకటి టైప్–1, రెండోది టైప్–2 డయాబెటిస్.

**టైప్-1 డయాబెటిస్:** రక్తంలో గ్లూకోజ్ నియంత్రణకు తోడ్పడే ఇన్సూలిన్ అసలు ఉత్పత్తి కాకపోవడం టైప్–1 డయాబెటిస్ గా చెప్పవచ్చు. శరీరంలో ఇన్సూలిన్ ను ఉత్పత్తి చేసేది పాంక్రియాస్ గ్రంథి. అయితే శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటుగా పాంక్రియాస్ గ్రంథిలోని కణాలపై దాడి చేయడం వల్ల ఇన్సూలిన్ ఉత్పత్తి నిలిచిపోతుంది. ఈ సమస్యకు జన్యు పరమైన కారణాలు ఎక్కువగా ఉంటాయి. టైప్–1 డయాబెటిస్ చాలా వరకు చిన్న వయసులోనే మొదలవుతుంది.

**టైప్-2 డయాబెటిస్:** ఈ తరహా మధుమేహంలో శరీరంలో ఇన్సూలిన్ ఉత్పత్తి తగ్గిపోవడమే కాకుండా.. అసలు ఇన్సూలిన్ ను శరీరం వినియోగించుకోలేక పోతుంది. అంటే ఇన్సూలిన్ ఉత్పత్తి అవుతున్నా కూడా.. శరీరంలోని కణాలు దానికి స్పందించని స్థాయిలో నిరోధకత సమస్య తలెత్తుతుంది. మారుతున్న మన జీవన శైలి, ఊబకాయం, పలు రకాల వ్యాధుల వంటివి టైప్–2 డయాబెటిస్ కు కారణమవుతాయి. సాధారణంగా ఇది మధ్య వయసులో అంటే 40 - 45 ఏళ్ల వయసులో మొదలయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

**కొత్త ప్రతిపాదనలు ఏమిటి?**

స్కాండినేవియన్ శాస్త్రవేత్తలు మధుమేహం అంశంపై స్వీడన్, ఫిన్లాండ్ దేశాల్లో విస్తృతంగా పరిశోధన చేశారు. వారు గుర్తించిన, ప్రతిపాదిస్తున్న అంశాలతో 'ది లాన్సెట్ డయాబెటిస్ అండ్ ఎండోక్రినాలాజిల్' జర్నల్ లో వ్యాసం కూడా ప్రచురితమైంది. దాని ప్రకారం..






శాస్త్రవేత్తలు ఐదు రకాల మధుమేహాన్ని ప్రతిపాదించారు. అందులో ఒకటి టైప్–1 తరహా మధుమేహం కాగా.. మిగతా నాలుగు టైప్–2 మధుమేహంలో ఉప వర్గాలుగా చెప్పవచ్చు. వీటిని క్లస్టర్లుగా పేర్కొన్నారు.

**మధుమేహంలోని ఐదు రకాలు ఇవే..**

**క్లస్టర్-1:** దీనిని 'సీవర్ ఆటో ఇమ్యూన్ డయాబెటిస్ (రోగ నిరోధకత వ్యవస్థ పొరపాటు కారణంగా వచ్చే తీవ్రమైన డయాబెటిస్)'గా పేర్కొన్నారు. పాంక్రియాస్ వ్యాధి నిరోధక వ్యవస్థ దాడి చేయడం కారణంగా.. శరీరంలో ఇన్సూలిన్ ఉత్పత్తి కాదు. ఊబకాయం వంటి సమస్యలేమీ లేకున్నా చిన్న వయసులోనే వచ్చే మధుమేహం ఇది. దీనికి జన్యుపరమైన అంశాలు కారణమవుతాయి.

**క్లస్టర్-2:** ఇది 'సీవర్ ఇన్సూలిన్ డిఫిసియెంట్ డయాబెటిస్ (ఇన్సూలిన్ ఉత్పత్తి అతి తక్కువగా ఉండే తీవ్రమైన డయాబెటిస్)'. ఈ తరహా మధుమేహంలోనూ ఇన్సూలిన్ ఉత్పత్తి అతి తక్కువగా ఉంటుంది. ఊబకాయం వంటివి లేకున్నా.. చిన్న వయసులోనే ఈ సమస్య తలెత్తుతుంది. అయితే ఇందులో వ్యాధి నిరోధక వ్యవస్థ పాంక్రియాస్ గ్రంధిపై దాడి చేయడం వంటివేమీ ఉండవు. కానీ పాంక్రియాస్ గ్రంధి కణాల్లోనే స్వతహాగా లోపాలు ఉండి.. అవి తగినంతగా ఇన్సూలిన్ ను ఉత్పత్తి చేయలేకపోతాయి. దీనికి జన్యు పరమైన అంశాలు కారణమయ్యే అవకాశముంది.

**క్లస్టర్-3:** దీనిని 'సీవర్ ఇన్సూలిన్ రెసిస్టెంట్ డయాబెటిస్ (ఇన్సూలిన్ కు నిరోధకత కారణంగా వచ్చే తీవ్రమైన డయాబెటిస్)'గా చెప్పవచ్చు. అధిక బరువు, ఊబకాయం ఉన్నవారికి వచ్చే మధుమేహం ఇది. వారిలో ఇన్సూలిన్ తగిన మోతాదులో తయారవుతున్నా.. శరీర కణాలు దానిని వినియోగించుకోవు. ఇది మన జీవనశైలి మార్పులు, ఊబకాయం, కొన్ని రకాల వ్యాధుల వల్ల వస్తుంది.

**క్లస్టర్-4:** ఇది 'మైల్డ్ ఒబేసిటీ రిలేటెడ్ డయాబెటిస్ (ఊబకాయం కారణంగా వచ్చే డయాబెటిస్)'. ఊబకాయం, అధిక బరువు కారణంగా వచ్చే స్వల్ప స్థాయి మధుమేహం ఇది. క్లస్టర్–3 డయాబెటిస్ తరహాలో ఇది తీవ్రంగా కాకుండా స్వల్ప స్థాయిలో ఉంటుంది. బరువు తగ్గిపోవడం, తగిన చికిత్స చేయించుకుంటూ ఔషధాలు వినియోగించడం వల్ల దీనిని పూర్తిగా నియంత్రణలో ఉంచుకోవడానికి అవకాశం ఉంటుంది.

**క్లస్టర్-5:** దీనిని 'మైల్డ్ ఏజ్ రిలేటెడ్ డయాబెటిస్ (వయసు పెరగడం కారణంగా వచ్చే మధుమేహం)'గా పేర్కొన్నారు. ఇది దాదాపుగా క్లస్టర్–4 డయాబెటిస్ తరహాలోనే స్వల్ప స్థాయిలో ఉంటుంది. అయితే దీనిలో ఊబకాయం లేకున్నా కూడా.. వృద్ధాప్యం దరి చేరడం కారణంగా మధుమేహం వస్తుంది. సాధారణంగా 45-50 ఏళ్లు వయసు దాటాక ఈ సమస్య తలెత్తుతుంది. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ మందులు వాడితే నియంత్రణలో ఉంచుకోవడం సులభమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**అన్నింటికీ ఒకే తరహా చికిత్స అయితే ఎలా?**

శాస్త్రవేత్తలు చెప్పిన అంశాల ప్రకారం.. మొదటి, రెండో కస్టర్ల మధుమేహం రకాల్లో ఎంతో తేడా ఉంది. కానీ ప్రస్తుతం ఈ రెండూ కూడా తీవ్రస్థాయి టైప్–1 డయాబెటిస్ కిందే పరిగణిస్తున్నారు. అందువల్ల ఒకే రకమైన చికిత్స అందించే పరిస్థితులు ఉంటున్నాయి. దీనివల్ల బాధితులకు ఉపశమనం అందదు. కస్టర్–3 మధుమేహంతో బాధపడేవారిలో కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని గుర్తించారు. క్లస్టర్–2 తరహా మధుమేహం కారణంగా రెటినోపతి (కంటిచూపు దెబ్బతినడం) సమస్య వస్తుందని తేల్చారు. ఇక కస్టర్–4, క్లస్టర్–5 రకాల మధుమేహాన్ని నియంత్రించుకోవడానికి సులభమైన మార్గాలు ఉన్నాయి. కానీ వాటిని కూడా పూర్తిగా తీవ్ర స్థాయి మధుమేహం కిందే పరిగణించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కొత్తగా వర్గీకరించిన ప్రకారమైతే.. ఏ క్లస్టర్ కు సంబంధించిన సమస్యకు దానికి తగిన చికిత్సా విధానం, ఔషధాలు వినియోగించడానికి ఆస్కారం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

**తగిన చికిత్స అందించేందుకు వీలవుతుంది..**

మధుమేహాన్ని ఇలా ఐదు రకాలుగా వర్గీకరించడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని, ప్రత్యేకమైన కారణాన్ని గుర్తించి దానికి తగినట్టుగా చికిత్స అందించవచ్చని ఓహియో స్టేట్ యూనివర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ కేథలీన్ వైన్ చెప్పారు. అయితే ప్రస్తుతమున్న దయాగ్నసిస్ (వ్యాధి నిర్ధారణ) విధానం అలాగే ఉంటుందని... అందులో ఉప వర్గాలకు అనుగుణంగా దయాగ్నైజ్ చేస్తారని తెలిపారు. ఈ సరికొత్త విధానంపై అంతర్జాతీయ శాస్త్రవేత్తలు దృష్టి పెట్టారని.. మరింతగా పరిశోధన చేసి దీనిని అమలు చేసే అవకాశముందని వెల్లడించారు.

# ఘనంగా కైకాల సత్యనారాయణ 90వ జయంతి వేడుకలు



**గుడివాడ,జూలై 25 (వార్తాప్రభ) :** కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నవరస నటసార్వభౌముడు స్వర్గీయ కైకాల సత్యనారాయణ 90వ జయంతి వేడుకలను శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ సెంటర్లోని కైకాల విగ్రహానికి కాపు సేవా సమితి పెద్దలు, అభిమానులు, కళాకారులు, పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎంత చెప్పినా తరగని చరిత్ర కైకాలది అని సేవాసమితి నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. వ్యక్తిగా మొదలై లెజెండ్ గా ఎదిగిన మహొన్నతుడు కైకాల సత్యనారాయణ గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. గుడివాడ ముద్దుబిడ్డ కైకాల భౌతికంగా లేకపోయినా ఆయన నటించిన చిత్రాల రూపంలో, చేసిన మంచి పనుల ద్వారా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నూరు రామకృష్ణ, అధ్యక్షులు నరహరిశెట్టి ప్రసాద్, కార్యదర్శి మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షులు సుంకర గాంధీ, బందారు నోబుల్ నాయుడు, పంచకర్ల వెంకట్, పందిళ్ళ నాగమల్లేశ్వరరావు, సాయన గాంధీ, వెంపల అప్పారావు, లోయ రాధాకృష్ణ మరియు కైకాల కుటుంబ సభ్యులు, 11వ వార్డు సచివాలయ అడ్మిన్ కైకాల చంద్రశేఖర్ (శివ) తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో శత వసంతాల వేడుకలు..



**గుడివాడ,జూలై 25 (వార్తాప్రభ) :** సిపిఐ శత వసంతాల వేడుకలను గుడివాడ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిపిఐ నాయకులు గుడపాటి సువిశ్వేశ్వర రావు ను కృష్ణాజిల్లా సిపిఐ కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు తదితర నేతలు శుక్రవారం ఘనంగా సత్కరించారు. గుడివాడ నియోజకవర్గంలో సిపిఐ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా పేదల పక్షాన దశాబ్దాల పాటు అనేక పోరాటాలు చేసిన కామ్రేడ్ సువిశేశ్వరరావు ఎంతో గొప్ప నాయకుడని సిపిఐ నాయకులు కొనియాడారు. సువిశేశ్వరరావు లాంటి గొప్ప నేతలను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పోరాటంలో మరింత ఉద్యమిస్తామని ఈ సందర్భంగా నార్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సిపిఐ నాయకులు అడ్డాడ ప్రసాద్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టి. తాతయ్య, ఎస్టియు రాష్ట్ర నాయకులు ప్రసాద్, సిపిఐ గుడివాడ నియోజకవర్గం కార్యదర్శి గూడపాటి ప్రకాష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చింతలూరు సత్యనారాయణ, బోయిన సోమశేఖర రావు, లోయ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా సర్వం సిద్ధం



**విస్సన్నపేట,జూలై 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ శ్రీ పి జి క్యాంపస్ నందు కేశినేని ఫౌండేషన్ ఏపీ ఎస్ ఎస్ డి సి సంయుక్త నిర్వహణలో శనివారం ఉదయం జరగనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమ వసతులను మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, మండల అభివృద్ధి అధికారి చిన్న రాట్నాలు ప్రత్యక్షంగా పరిశీలించారు. నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించినట్లు శ్రీ శ్రీ యాజమాన్యం తెలియజేసింది.

# క్రీడలకు కేంద్రంగా గుడివాడను నిలుపుదాం : ఎమ్మెల్యే రాము

● ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి షటిల్ అండ్ చెస్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే..



**గుడివాడ,జూలై 25 (వార్తాప్రభ) :** క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. క్రీడలకు కేంద్రంగా గుడివాడను నిలుపుదామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కఠారి శ్రీనివాసరావు మెమోరియల్ కృష్ణ డిస్ట్రిక్ట్ షటిల్ టోర్నమెంట్ అండ్ గుడివాడ స్కూల్ చెస్ పోటీలను శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం షటిల్, ఆడుతూ.. క్రీడాకారులను ఎమ్మెల్యే రాము ఉత్సాహపరిచారు. ముందుగా స్వర్గీయ కఠారి శ్రీనివాసరావు చిత్రపటానికి ఎమ్మెల్యే రాము, స్టేడియం కమిటీ సభ్యులు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రపంచ చెస్ కప్ ఫైనల్స్ కు భారత్ కు ఇద్దరు క్రీడాకారులు చేరుకోవడం గొప్ప విషయమని, ఫైనల్స్ కు చేరిన వారిలో ఒక గుడివాడకు చెందిన కోనేరు హంపి కావడం తెలుగు వారందరికీ గర్వకారణం అన్నారు. చెస్ మరియు షటిల్ పోటీల్లో ప్రపంచ స్థాయిలో తెలుగువారు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. వారిని నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా క్రీడల అభివృద్ధికి ఎన్టీఆర్ స్టేడియం కమిటీ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, టిడిపి నాయకులు చేకూరి జగన్మోహనరావు, పట్టణ ప్రముఖులు కఠారి రామ్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ లంక దాసరి ప్రసాద్, యమ్. లక్ష్మణరావు, టిడిపి నాయకులు యార్లగడ్డ సుధారాణి, కంచర్ల సుధాకర్, మెరుగు మోజేష్, షణ్ముఖ రెడ్డి, ఇమాన్యులు, యేసుపాదం, సయ్యద్ జబీన్ జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు కోచ్ లు, స్టేడియం కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి.. సంక్షేమం చూసి వైకాపా నేతల పిచ్చివాగుడులు : ఎమ్మెల్యే రాము

● 18వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రాము..

● వర్షంలోనూ రాము వెంట ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు...





**గుడివాడ,జూలై 25 (వార్తాప్రభ) :** కూటమి ఏడాది పాలనలో ఎన్నెన్నో విజయాలు సాధించినట్టు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. స్థానిక 18వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాల అమలులో ఇబ్బందులు ఉన్నాయా అని మహిళలను అడిగి ఎమ్మెల్యే రాము తెలుసుకుని, సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతుంటే చూసి ఓర్వలేక, వైకాపా నేతలు పిచ్చివాగుడులు వాగుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని పేద వర్గాల వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, సీనియర్ టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, పంద్రాజు సాంబశివరావు, గోకవరపు సునీల్, పోలాసీ ఉమా, కంచర్ల సుధాకర్, ఏసుపాదం, నెరుసు కాశి, ఇమ్మానుయేలు, వీరభద్రయ్య, షేక్ ఇబ్రహీం, లోయ విజయ్, రెడ్డి షణ్ముఖ, రఫీ, బలసాని భవాని, సయ్యద్ జబీన్, అజయ్ రానా, ప్రభాకర్, గుదే రమణ.. 18 వార్డు టీడీపీ నాయకులు అల్లాడ శ్రీనివాసులు, సురా బత్తుల సాంబశివరావు, గుడపాటి రాము, తేలు శ్రీను, పిల్లి శ్రీను, చుక్క సత్యనారాయణ, బి. భోగి, మల్లీ బాబు, మానం రమేష్, పిల్లి నాగేశ్వరరావు, మున్నా నాగమయ్య, జనపాల కిరణ్, గుండపు రమా,వి. పద్మ, చింతల రమ, జొన్నల శోభన.. తదితరులు పాల్గొన్నారు.

# కాపు సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి మద్దతు తెలపండి

-పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు రాష్ట్ర కాపు జేఏసీ నాయకుల వినతి



**విజయవాడ పశ్చిమ,జూలై 25 (వార్తాప్రభ) :** కాపు సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ పరంగా మద్దతు తెలపాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డికి రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు ఒక వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం విజయవాడలోని పి సి సి కార్యాలయంలో షర్మిల రెడ్డిని కలిసిన రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్, నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ తదితరులు ఈ మేరకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాపు జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాపు సామాజిక వర్గ సమస్యలపై రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాగా వినతి పత్రంలో పేర్కొన్న సమస్యల వివరాలు ఇలా ఉన్నాయి.కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు 10 శాతం ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పిం చాలి. రాష్ట్రంలో కాపు, తెలగ, బలిజ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపులపై జరిగే దాడులను అరికట్టే విధంగాచర్యలు తీసుకోవాలి. కృష్ణాజిల్లాకు, కృష్ణానదిపై నూతనముగా నిర్మించే ఐకాన్ బ్రిడ్జికి స్వర్గీయ వంగవీటి మోహనరంగా పేరు నామకరణం చేయాలి. కాపు కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి కాపుల అభివృద్ధికి కృషి చేయాలి. హామీ మేరకు రెండు ఎకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తిచేసేవిధంగా చూడాలి. కూటమి ప్రభుత్వం కాపులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి. కాపు ఉద్యోగస్తులకు పోలీస్, రెవిన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో సైతం ఫోకల్ స్థానాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలని ,ఉద్యోగుల అణచివేతపై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర విభజన నేపధ్యంలో తెలంగాణ నుండి ఏపీలో కలిసిన ముంపు మండలాలలో మున్నూరు కాపు కుటుంబ సభ్యుల సమస్యలను పరిష్కరించాలి. 2014-2019 మధ్య విదేశీ విద్యకోసం వెళ్ళిన విద్యార్థులకు చదువు పూర్తయినా ఫీజులు చెల్లించలేదు, వెంటనే చెల్లించాలి. యం.యస్.యం.ఇ.లో యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీ మహిళలకు ఇచ్చే సబ్సిడీ 40శాతం విధానాన్ని కాపు, తెలగ, బలిజ, ఒంటరి మహిళల కు అమలు చేయాలి. ఓ.యం.యస్ 22ను సవరించాలి. రాజధాని అమరావతి లో కాపు భవనానికి 5 ఎకరాల స్థలం కేటాయించాలి. స్వాతంత్ర సమరయోధులు కన్నెగంటి హనుమంతు, శ్రీకృష్ణదేవరాయల భారీ విగ్రహాలను రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలి. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై తగిన విధంగా కాంగ్రెస్ పార్టీ పరంగా ఒత్తిడి తేవాలని పిసిసి అధ్యక్షురాలికి కాపు జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లం పూర్ణచంద్రరావు, రెడ్డిపల్లి సురేష్, పెన్నేరు దామోదర్ రావు, సుంకర సాంబశివరావు, భావ నారాయణ, నరహరిశెట్టి నరసింహారావు, అందే శ్రీరామమూర్తి, బై పూడి నాగేశ్వరరావు, అల్లం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పరిరక్షణ చట్టం చేయాలి

● ఐ ఎ ఎల్ నిరసన ధర్నా



**విజయవాడ లీగల్,జూలై 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో న్యాయ వాదుల పరిరక్షణ చట్టం చేయాలని, న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రోసిక్యూషన్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఎ ఎల్) రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్థానిక సివిల్ కోర్టుల ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఐ ఎ ఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా నూతన భవనాలు నిర్మించాలని , న్యాయమూర్తుల సంక్షేమ నిధి 6 నుండి 10 లక్షలకు పెంచాలని, మరణించిన వారి కుటుంబాలకు ఇవ్వవలసిన మ్యాచింగ్ గ్రాంటు బకాయిలు వెంటనే విడుదల చేయాలని , పేదరికంలో ఉన్న న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని , హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ బాషా పాల్గొని న్యాయవాదులు చేపట్టిన కార్యక్రమాలకు వెన్నంటి ఉంటాం అని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఎం ఎ షరీఫ్, ఉపాధ్యక్షులు కే వి వి పరమేశ్వరరావు, కే ఎస్ సుధాకరరాజు, కోశాధికారి బోను జయమ్మ, సహాయ కార్యదర్శి ఈ ఎస్ ప్రసాద్, ప్రతినిధులు జీవీ రాజు, నవనీతం సురేష్, జే వి రావు, ఏ ఎస్ ఎస్ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి...

- న్యాయవాదుల సంఘం అధ్యక్షులు



**మచిలీపట్నం,జూలై 25 (వార్తాప్రభ) :** పట్టాభి స్మారక భవన నిర్మాణ అంశంపై మెజార్టీ ప్రజల అభిప్రాయాలకు మచిలీపట్నం నగర కార్పొరేషన్, అధికారులు, మేయర్, కార్పొరేటర్లు విలువ ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం. హైకోర్టు వారి ఉత్తర్వులను అమలు చెయ్యని మచిలీపట్నం నగర కార్పొరేషన్, అధికారులు, కౌన్సిల్ పై జిల్లా కలెక్టర్ వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్. మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, దివి పోతురాజు. మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు,దివి పోతురాజు శుక్రవారం జిల్లా కోర్టులోని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశం వివరాలు. స్వతంత్ర సమరయోధులు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించే కన్వెన్షన్ హాల్, మ్యూజియం మరియు లైబ్రరీ నిర్మాణమునకు మచిలీపట్నం నగర కార్పొరేషన్ కౌన్సిల్ ఎజెండాలో పెట్టి చర్చించమని హైకోర్టు వారు రిట్ పిటిషన్ నెంబర్, 33303/2023 నందు 25/4/2025 వ తేదీ న ఉత్తర్వులు ఇచ్చిన మున్సిపల్ అధికారులు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మరియు కౌన్సిల్ సభ్యులు ఎందుకు అలసత్వం వహిస్తూ ఉన్నా రో ప్రజలకు అర్థం కావడం లేదు అన్నారు. ప్రజల పోరాటాన్ని, అభిప్రాయాలను గుర్తించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులు, మచిలీపట్నం నగర కార్పొరేషన్ మేయర్, సభ్యులపై ఉంది అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, మచిలీపట్నం కేంద్రం గా ఆంధ్ర బ్యాంక్ స్థాపించి ఎంతోమంది కి ఉపాధి కల్పించిన పట్టాభి సీతారామయ్య కు సముచిత గౌరవం ఇవ్వవలసిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. గత కొన్ని నెలలుగా రిట్ పిటిషన్ నెంబర్,33303/2023 నందు హైకోర్టు వారి ఉత్తర్వులను అమలు చేయని మున్సిపల్ అధికారులు, మచిలీపట్నం నగర కార్పొరేషన్ మేయర్, నగర కార్పొరేషన్ కౌన్సిల్ పై జిల్లా కలెక్టర్ వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం న్యాయవాదుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాము అన్నారు. మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు ప్రజలందరికీ ఉపయోగపడే పట్టాభి స్మారక భవన నిర్మాణ అంశంపై మచిలీపట్నం నగర కార్పొరేషన్ అధికారులు, మేయర్, కార్పొరేటర్లు విలువ ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పసుమర్తి సూర్య ప్రకాష్, ఎం. నరేంద్రనాథ్, జి. వంశీకృష్ణ, పి. ప్రియా కత్, కె. రఘురాం, వై. కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**తెలంగాణ,జూలై 25 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాకు ఇలంబర్తి, రంగారెడ్డి - డి. దివ్య, ఆదిలాబాద్ సి. హరికిరణ్, నల్గొండ - అనితా రామచంద్రన్, నిజామాబాద్ - ఆర్. హనుమంతు, మహబూబ్‌నగర్ - రవి, కరీంనగర్ - సర్ఫరాజ్ అహ్మద్, వరంగల్ - కె. శశాంక్, మెదక్ - ఎ శరత్, ఖమ్మం - కె. సురేంద్ర మోహన్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన జిల్లాలను సందర్శించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిస్థితిని ఎదుర్కోవడానికి సంసిద్ధతపై అన్ని విభాగాలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆపద మిత్రులు, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సహాయం తీసుకోవాలని సూచించారు.

# వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ మహా సంప్రోక్షణ

● ఈ నెల 26 నుంచి ఆరు రోజుల పాటు అష్టబంధన మహా సంప్రోక్షణ, కుంభాభిషేకం ● ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున





**విజయవాడ,జూలై 25 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో విజయవాడ పున్నమ్మతోటలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ నెల 26వ తేదీ నుంచి అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాలను ఆగమ శాస్త్ర ప్రకారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, భక్తులు స్వామి వారి మహా క్రతువులో పాల్గొని తరించాలని ఆలయ పర్యవేక్షకులు ఎం.మల్లికార్జున కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ నుంచి పున్నమ్మతోటలో గల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మహా సంప్రోక్షణ కార్యక్రమాలను ఆలయ పర్యవేక్షణ అధికారి మల్లికార్జున రావు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం హిందూ దేవాలయాలను ప్రతి 12 ఏళ్లకోసారి మహా సంప్రోక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో విజయవాడ పున్నమ్మతోటనందు టీటీడీ అధికారులు, స్థానిక భక్తులు, దాతల సహకారంతో 2010లో ఆలయ నిర్మాణాన్ని చేపట్టి 2012లో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠగావించడం జరిగిందన్నారు. విగ్రహ ప్రతిష్ట జరిగి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని అష్ట బంధన మహా సంప్రోక్షణ, కుంభాభిషేకాలను నిర్వహించాలని టీటీడీ ఆగమ సలహాదారు పరాశరం భావనారాయణాచార్యులు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆరు రోజుల పాటు అత్యంత వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ మహా సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆరు రోజుల పాటు శోభాయమానంగా నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా నిత్య హోమం, యజ్ఞయాగాలు, అష్టబంధన ద్రవ్యారాధనం, తిరుమంజనం, కళావాహనం, ప్రథమ కాలార్చనం, అక్షతారోహణ, బ్రహ్మ ఘోష, ఆచార్య రుత్విక్ బహుమానం వంటివి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాలను తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన ఆగమ శాస్త్ర పండితులు, వేద పండితులు స్వయంగా నిర్వహించేందుకు ఇప్పటికే నగరానికి చేరుకోవడం జరిగిందన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆర్.బాలమురళీకృష్ణ అయ్యంగార్ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో అష్టబంధన మహా సంప్రోక్షణ కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 26న ఉదయం 8.30 గంటకు ఆచార్య వరణం, వాస్తుశాంతి, అకల్మష హోమంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురార్పణం జరుగుతుందన్నారు. 27వ తేదీన అగ్ని మథనం, పంచాగ్ని ప్రణయనం, అగ్ని ప్రతిష్ట, బింబాత్ కుంభే కళాపకర్షణ, ఉపచార సమర్పణం, ఉక్త హోమాలు జరుగునని పేర్కొన్నారు. ఈ నెల 29న సర్వ శాంతి, సహస్రాహుతి హోమాలు నిర్వహిస్తామని, 30వ తేదీన అష్టబంధన ద్రవ్యారాధనం, మహా శాంతి హోమాలు, ఉష్ణబందనం, విశేష మహాశాంతి తిరుమంజనం, ధాన్యాధివాసం, సర్వదైవత్య హోమం, దోష ప్రాయశ్చిత్త హోమాలు నిర్వహిస్తారన్నారు. 31వ తేదీన ఉదయం మహా పూర్ణాహుతి అనంతరం చిత్త నక్షత్ర యుక్త తులాలగ్న శుభ ముహూర్తాన స్వామివారి ఆలయ ప్రవేశం చేస్తారని వివరించారు. 12ఏళ్లకోసారి జరిగే ఈ మహా క్రతువులో భక్తులందరూ వేలాదిగా పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయడం ద్వారా స్వామివారి కృపకు పాత్రులుకావాలని ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆలయ అర్చకులు వేదాంతం వెంకట శశికిరణ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ చేకూరి లలిత రమాదేవి, దాతలు మాకినేని విజయ్‌కుమార్, ఆర్.సంజీవరెడ్డి, ఎస్.వేణు తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా జిల్లా, గుడివాడ పట్టణం, మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంపై భాగమున దేవత మూర్తుల విగ్రహాలు భిన్నాము అయినందున వాటి స్థానములో క్రొత్తగా విగ్రహములు చెక్కించుటకు గుడివాడ వాస్తవ్యులు వక్తరామ్ శాంతా దేవి దంపతులు రూ।। 10116/- లు మరియు భంరా రామ్ దీవాదేవీ దంపతులు రూ।। 10,116/- లు చొప్పున దేవస్థానము కార్యనిర్వాహ్నాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) కు అందచేసియున్నారు. ఈ సందర్భముగా వారిని దేవస్థానం అర్చకులు సత్కరించారు.
-గుడివాడ,జూలై 25 (వార్తాప్రభ) :

# ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం సందర్బంగా ఫర్టీ9లో ఏఐ ఆధారిత మేల్ ఫెర్టిలిటీ టెస్టింగ్ ప్రారంభం

● నటి లయ, ఫర్టీ9 సేవ పొందిన దంపతులతో కలిసి తొలి సాంకేతిక మైలురాయిని ఆవిష్కరించారు










**హైదరాబాద్,జూలై 25 (వార్తాప్రభ) :** ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం రోజున ఫర్టీ 9 ఫెర్టిలిటీ కొత్త అడుగు వేసింది. మగవారి వీర్యకణాలను ఏఐ టెక్నాలజీ ద్వారా పరీక్షించేందుకు లెన్స్‌హుక్ X12 ప్రో సాంకేతికతను అందుబాటు లోకి తీసుకొచ్చినట్టు సికింద్రాబాద్ లో జరిగిన కార్యక్రమంలో వెల్లడించింది. ప్రస్తుతం సంస్థ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో అత్యుత్తమ ఐవిఎఫ్ సెంటర్ గా కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆరోగ్య సేవలో ఏఐ టెక్నాలజీని తీసుకురావడం ద్వారా సంస్థ మరింత సమర్థవంతంగా సేవలను అందించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీనటి లయ అతిథిగా వచ్చారు. అలాగే ఫర్టీ 9 సేవల ద్వారా సంతాన సాఫల్యం పొందిన తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. తల్లిదండ్రులుగా మారిన తమ కల గురించి, సక్సెస్ స్టోరీలను పంచుకున్నారు. సికింద్రాబాద్ కార్యక్రమంలో టుగెదర్ఇన్ ఐవిఎఫ్ క్యాంపెయిన్ పేరుతో కేక్ కటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఫర్టిలిటీ రేట్ 1.9 కిందికి పడిపోయింది. వాస్తవానికి ఇది రీప్లేస్మెంట్ లెవెల్ 2.1 కంటే తక్కువ కావడం ఆందోళనలో పెంచుతుంది. ఫర్టిలిటీ ఏపీలో 1.7 తెలంగాణలో 1.8 కిందికి రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మగవారిలో ఇంఫెర్టిలిటీ సమస్యల పరిష్కారం కీలకంగా మారింది. డిఎన్ఏ ఫ్రాగ్మెంటేషన్ సమస్యలు ఎక్కువగా ఉండడం మిస్ క్యారేజ్ రేట్లు పెంచుతోందని ఫర్టీ 9 ఫెర్టిలిటీ సంస్థ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి చెప్పారు. అయితే ప్రస్తుతం సంస్థ తీసుకొచ్చిన ఏఐ టెక్నాలజీ ద్వారా నిమిషాల వ్యవధిలో వేల సంఖ్యలో వీర్యకణాలను పరిశీలించి డిఎన్ఏ లోపాలను గుర్తించవచ్చని తెలుస్తోంది. ఇది సమస్యకు సరైన చికిత్స అందించేందుకు తోడ్పడుతుందని, అలాగే మగవారిలో వీర్యకణాల నాణ్యతను పెంచేందుకు తద్వారా సంతాన సమస్యలను పరిష్కరించవచ్చని డాక్టర్ జ్యోతి చెప్పారు.మగవారిలో సంతానానికి వీర్యకణాల నాణ్యత తక్కువగా ఉండటమే ప్రధాన కారణాల్లో ఒకటి. ప్రస్తుతం ఉన్న వైద్య పరీక్షల ద్వారా వీర్యకణాల డిఎన్ఏ లో లోపాలను గుర్తించడం కొంత కష్టతరంగా మారింది. టెస్టింగ్ సమయంలో మైక్రోస్కోప్ కింద ఆరోగ్యవంతంగా కనిపించే వీర్యకణాల్లో కూడా లోపాలు ఉండే అవకాశం ఉంది. ఈ సమస్యలు సంతాన సాఫల్యానికి అడ్డంకులుగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న టెస్టింగ్ విధానాలు కొన్నిసార్లు టెస్టింగ్ సిబ్బంది చేసే తప్పుల వల్ల ఫలితాలను తారుమారు చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న టెస్టింగ్ విధానాల్లో జరుగుతున్న పొరపాట్లను సమర్థవంతంగా అరికట్టేందుకు ఫర్టీ 9 ఏఐ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది కేవలం 6 నిమిషాల్లోనే ఒక్కో శాంపిల్ నుంచి 3 వేల వీర్యకణాలను పరీక్షించే సామర్థ్యం కలిగి ఉంది. వీర్యకణాల సంఖ్య మోటాలిటీ డిఎన్ఏ సమస్యలు వంటి వాటిని ఏకకాలంలో ఏఐ గుర్తిస్తుంది. దీని ద్వారా వైద్యులు ఆరోగ్యకరమైన వీర్యకణాలను ఐవిఎఫ్ చికిత్స కోసం ఉపయోగించడం సులభంగా మారుతుంది. ప్రస్తుతం సంతాన సాఫల్య సమస్యలతో వస్తున్న వారిలో దాదాపు 50 శాతం కేసుల్లో మగవారిలోనే సమస్యలను గుర్తిస్తున్నారు వైద్యులు. అయితే 95% కేసుల్లో మహిళలే కన్సల్టేషన్ కోసం వస్తున్నారని ఫర్టీ 9 ఫెర్టిలిటీ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీఈవో వినేష్ గదియా చెప్పారు. అందుకే తాము ఏఐ ఆధారిత సెమన్ అనలైజర్ తీసుకొచ్చి ఖచ్చితమైన డేటాను ఉపయోగించి చికిత్స అందిస్తున్నట్టు చెప్పారు. ఇలాంటి నూతన సాంకేతికత అనవసరమైన అడ్డంకులను తొలగిస్తూ దంపతుల్లో వైద్య విధానాలపై నమ్మకాన్ని పెంచుతుందని అన్నారు. టుగెదర్ఇన్ఐవిఎఫ్ క్యాంపైన్ కింద సంస్థ దంపతులకు అసెస్మెంట్ ప్యాకేజ్ కేవలం 599 రూపాయలకే అందిస్తోంది. సంతాన సాఫల్యం స్పెషలిస్ట్ తో కన్సల్టేషన్, అల్ట్రా సౌండ్, ఏ ఎమ్ హెచ్ టెస్ట్, సెమెన్ అనాలసిస్ ఇందులో అందించబడతాయని ఫర్టీ 9 ప్రకటించింది. వెంటనే చికిత్స ప్రారంభించాలనుకుంటున్న దంపతులకు ఐయూఐ చికిత్స కోసం 50 శాతం తగ్గింపు, ఐవిఎఫ్ చికిత్సపై 25% తగ్గింపు జూలై 31 వరకు అందుబాటులో ఉంటుందని సంస్థ వెల్లడించింది. దీంతో ఫెర్టిలిటీ రంగంలో సరికొత్త అధ్యాయానికి ఫర్టీ 9 నాంది పలికింది. ఏఐ టెక్నాలజీ తో కచ్చితత్వం ద్వారా చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చింది.

# విశాఖ పీఠాధిపతులను సందర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి,జూలై 25 (వార్తాప్రభ) :** చందా నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని,దేవాలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు జగద్గురు శ్రీశ్రీశ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి స్వామి వారిని,ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతి స్వామి వారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఐటీ,పరిశ్రమ,వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి,మిరియాల రాఘవ రావు,సుభాష్,సుప్రజ ప్రవీణ్,ఉరిటీ వెంకట్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీ గా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తి చేస్తాం

-మంజీరా డైమండ్స్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులతో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూలై 25 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గోపనపల్లి లో గల మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంజీర డైమండ్ హైట్స్ ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని,విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు.అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్,చిల్డ్రెన్స్ పార్క్,క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూగర్భడ్రైనేజీ సీసీ రోడ్డు,మరియు ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్,క్రీడా ప్రాంగణం వ్యవస్థ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు. పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ హైట్స్ కాలనీ వాసులు పి ఆర్ రావు,అతుల్,సత్యనారాయణ, రెడ్డి,ఫణి, వెంకటేష్, అర్జుణ్, వరుణ్,సత్యనారాయణ,ప్రవీణ్, సుందర చారి,సీనియర్ నాయకులు శేఖర్ సుమన్, తిరుపతి,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ సముదాయంలో త్వరలో పర్యటిస్తా..

● ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరిస్తా - శాసనసభ్యులు గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 25 (వార్తాప్రభ) :** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.దీనిపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగిన ది.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు మాట్లాడుతూ తమరి ఆధ్వర్యంలో మాకు సాయి నగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినదుకు చాలా సంతోషంగా ఉంది. మీకు ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ కి ప్రత్యేక కృత్ఞతలు తెలియచేస్తున్నాం అని డబుల్ బెడ్ రూమ్ వాసులు తెలియచేసారు.అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంనకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని,విధి దీపాలు ఏర్పాటు చేయాలని,సీసీ రోడ్డు ను వేయాలని,మంచి నీటి బోరు ఒకటి వేయించాలని పీఏసీ చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో పర్యటిస్తానని, చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపో యిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియ చేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదేశ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్,జనరల్ సెక్రటరీ చంద్రయ్య,జాయింట్ సెక్రటరీ సక్రూ,ట్రెజరర్ నర్సింహ రెడ్డి,అడ్వైజర్లు శ్యామ్,నర్సింలు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు కూర్మయ్య,మహేందర్, సాయిరాం, సూర్య, మెంబర్స్, శ్రీను,అర్జున్, దుర్గయ్యా, నికరణ, శంకర్,సాయి కుమార్, నవీన్, రాజు, యేసు, మోజేశ్,జైపాల్, సునీల్,రాములు, క్రాంతి, అభిలాష్, ఆనంద్,సాయి మరియు కాలనీ వాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చకచకా రహదారుల మరమ్మతులు

● మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో రంగంలోకి ఎంటీఎంసీ బృందాలు ● హర్షం వ్యక్తం చేస్తోన్న ప్రజలు



**మంగళగిరి,జూలై 25 (వార్తాప్రభ) :** ఒకపక్క జోరున వర్షం కురుస్తున్నా... రహదారుల గుంతల పూడ్చివేతకు ఎంటీఎంసీ బృందాలు రంగంలోకి దిగారు. ఎడతెరిపి లేని వర్షాలతో అధ్వానంగా మారిన కార్పోరేషన్ పరిధిలోని పలు రహదారుల మరమ్మతులు చకచకా చేపట్టారు. మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధికి చెందిన పలు ప్రాంతాల ప్రజలు రహదారుల గుంతల కారణంగా రాకపోక లకు ఇబ్బందులు పడుతున్నామని, తమ సమస్యను పరిష్కరించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన రహదారులకు మరమ్మతులు చేపట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుకుండా చూడాలని నగర పాలక సంస్థ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో నగరపాలక సంస్థ అధికారులు కార్పొరేషన్ పరిధిలోని పలు రహదారుల మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నులకపేట 13వ వార్డు చైతన్య తపోవనం వెనుక వీధి, యర్రబాలెం డిలైట్ డాబా హోటల్ సమీపంలోని రహదారి, చిన కాకాని ఎన్.ఆర్.ఐ ఆసుపత్రి వెనుక రహదారులకు శుక్రవారం నగర పాలక సంస్థ అధికారులు గుంతలు పూడ్చిమరమ్మత్తులు పూర్తి చేశారు. రహదారుల మరమ్మతులు చేయించి రాకపోకల ఇబ్బందులు తీర్చిన మంత్రి నారా లోకేష్ కు, నగర పాలకు సంస్థ అధికారులకు ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు, వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణాజిల్లాగ్రంథాలయం చదరంగం పోటీల విజేత కొల్లా భావన్






**విజయవాడ,జూలై 25 (వార్తాప్రభ) :** 135 అయ్యంకి వెంకట రమణయ్య జయంతి సందర్భంగా సరస్వతి సామ్రాజ్యం ట్రస్ట్ మరియు కృష్ణాజిల్లా గ్రంథాలయం వారు నిర్వహించినటువంటి కంబైండ్ కృష్ణాజిల్లాల చదరంగం పోటీలకు రెండు జిల్లాలలో నుంచి మారుమూల ప్రాంతాల నుంచి సుమారుగా 160 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌర గ్రంథాలయం సంచాలకులు ఏ కృష్ణమోహన్ ఈ పోటీలను ఘనంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఠాగూర్ గ్రంథాలయం లైబ్రేరియన్ గ్రేడ్ వన్ ఆఫీసర్ కె రమాదేవి గారు జిల్లా చదరంగం సంఘం కార్యదర్శి మందుల రాజీవ్ ఈ పోటీలకు న్యాయ నిర్ణయతగా వ్యవహరించారు

**విజేతలు :** కొల్లా భావన్ 7/7 పాయింట్లతో ప్రథమ, మాధవ సిహెచ్ 6/6 పాయింట్లతో ద్వితీయ, వేదాంత్ జి ఆర్ కే 6/6 తృతీయ స్థానంలో నిలిచారు. అంతేకాకుండా చిన్నారులను ఉత్తేజ పరచడం కోసం అండర్ 08,10, 12, 14 క్యాటగిరి లో మొదటి పది స్థానాలకు ట్రోఫీలు మరియు మెడల్ సర్టిఫికెట్లతో సత్కరించారు.

# తొలి శ్రావణ శుక్రవారం శ్రీ కనకదుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



**విజయవాడ పశ్చిమ,జూలై 25 (వార్తాప్రభ) :** ఇంద్రకీలాద్రి పై శ్రావణమాసం తొలి శుక్రవారం రోజున శ్రీ అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆలయాన్ని ప్రత్యేక పూల అలంకరణలో సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ ప్రాకారగోపురం లో ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రావణ మాసంలో శ్రీ దుర్గా దేవికి కుంకుమపూజ ప్రీతికరం.శ్రావణమాసములో కుంకుమ పూజలతో పూజించడం అనేది ఒక సంప్రదాయం. కుంకుమ పూజతొ పూజించడం వల్ల భక్తుల కష్టాలు తొలగి, సిరిసంపదలు చేకూరుతాయని ప్రతీతి. శ్రావణమాసం ప్రతీ రోజు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు, ఒక గంటకు ఒక బ్యాచ్ చొప్పున ప్రత్యేక కుంకుమార్చనలు ఉభయ రుసుము రూ.1,000/- లపై పూజకు ఇరువురు పాల్గొని పూజ జరిపించుకొనవచ్చని ఆలయ అధికారులు తెలిపారు. శ్రావణమాసం అంతా దుర్గా దేవిని పూజించడం వల్ల, కష్టాలు తొలగి, సిరిసంపదలతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని నమ్మకం. శ్రావణ శుక్రవారం రోజున భక్తులకు చక్కని దర్శనం లభించింది. క్యూలైన్లు అన్నీ భక్తులతో ప్రశాంతంగా ఏర్పాటు చేయడమైనది. సాంకేతికతను వినియోగించుకుంటూ సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు కార్యనిర్వాహణాధికారి. జారీ చేశారు. శ్రావణమాసం అంతా భక్తులు ఈ కుంకుమ పూజలు అవకాశమును వినియోగించుకోవచ్చును. శ్రావణమాసం దేవస్థాన సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించారు. తొలి శ్రావణ శుక్రవారం రోజున భక్తులు చక్కని దర్శనం చేసుకొన్నారు.

# మడ అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత






**కాకినాడ,జూలై 25 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ మడ అడవుల దినోత్సవాన్ని జూలై 26ను పురస్కరించుకుని శుక్రవారం నాడు జిసిఫ్-ఇసిఆర్ సిసి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం కాకినాడ సాలిపేటలోని పి.ఎస్.మునిసిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించబడింది. మడ అడవులు తీర ప్రాంత జీవవైవిధ్యానికి రక్షక వృక్షాలుగా నిలుస్తాయని, కాకినాడకు గర్వకారణమైన కోరింగ మడ అడవి ప్రాధాన్యం, పర్యావరణ సమతుల్యతకు వాటి పాత్ర వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. సముద్ర తుఫానులు,వాతావరణ మార్పులు వంటి సమస్యల నుండి మన సముద్రతీరంను మడ అడవులు ఎలా రక్షిస్తాయో,వాటి కాపాడుకోవాల్సిన అవసరాన్ని వారికి వివరించారు.ఈ సందర్భంగా జిసిఎఫ్ - కెసిఆర్ ఐసిసి జిల్లా సమన్వయకర్త ఎల్. శ్రీ హర్ష, ప్రధానోపాధ్యాయురాలు ఏ. పుష్పగిరి, ఫారెస్టు బిట్ ఆఫీసర్ కె. మహేష్,నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తి కలిగించారు.సుమారు 125 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగి, పర్యావరణ పరిరక్షణలో తమ పాత్ర ఏంటో తెలుసుకున్నారు.మడ అడవులను కాపాడడం ద్వారా భవిష్యత్తు తరాలకు గ్రీన్ వారసత్వాన్ని అందించాలన్న సందేశాన్ని అందించారు.

# ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నీలకు 4 లక్షలు విరాళం అందించిన ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్స్ శృతి రెడ్డి, డా.సుగుణ రెడ్డి



**కాకినాడ,జూలై 25 (వార్తాప్రభ) :** ఆగష్టు నెలలో కాకినాడలో నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, హాకీ జాతీయ జూనియర్ మహిళా టోర్నీ ఏర్పాట్లు చేయుచున్నామని, కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ తెలియజేయగా, ఆదిత్య విద్యా సంస్థల నుండి రూ.4లక్షల చెక్కును ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్స్ శృతిరెడ్డి,డాక్టర్ సుగుణారెడ్డి చేతుల మీదుగా కాకినాడ జిల్లా కలెక్టరు షాన్ మోహన్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భముగా ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో క్రీడలు కాకినాడలో నిర్వహించడం తమకు ఎంతో సంతోషంగా వుందని, క్రీడలు విద్యార్థులలో స్ఫూర్తిని పెంచుతాయని తెలియజేసారు. ఇంతటి మంచి కార్యక్రమానికి విరాళాలు అందించిన ఆదిత్య విద్యాసంస్థలకు కలెక్టరు ప్రత్యే అభినందనలు తెలియజేసారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188